

PRGI: APTEL/25/A2478

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 286 గుంటూరు బుధవారం 01- 07 - 2026 పేజీలు : 4 వెల. 2/-






# 'గ్యాస్' రీఫిల్లింగ్ మాఫియా...!

## - గల్లీ గల్లీలోనూ మృత్యు వ్యాపారం..!

వంటగ్యాస్ అంటే ప్రతి ఇంటి అవసరం.. కానీ అదే గ్యాస్ ఇప్పుడు కొందరు అక్రమార్కులకు బంగారు గనిగా మారింది.. ?నడిరోడ్డుపై నిలుచొని మృత్యువుతో చెలగాటం ఆడుతున్నారు.. నివాస ప్రాంతాల మధ్యే నిప్పుల కుంపటి రాజేస్తున్నారు.. గృహ అవసరాలకు ఉపయోగించే గ్యాస్ సిలిండర్లను అక్రమంగా కమర్షియల్, చిన్న సిలిండర్లలోకి మారుస్తూ కాసుల కక్కుర్తి కోసం సామాన్యుల ప్రాణాలను పణంగా పెడుతున్నారు.. ఇంకొందరైతే రహస్య గోదాములు, మూసివేసిన షెడ్లు, వెలవెలబోయిన ప్రాంతాల్లో అక్రమ గ్యాస్ రీ-ఫిల్లింగ్ చేస్తూ లక్షల రూపాయలు దండుకుంటున్నారు.. ఈ దందా వెనుక ప్రజల ప్రాణాలకు ఎంతటి ప్రమాదం పొంచి ఉందో తెలిసినా, లాభాల కోసం అక్రమార్కులు ఏమాత్రం వెనుకాడడం లేదు..

- నిబంధనలకు తూట్లు పొడుస్తున్న ముఠాలు
- సబ్సిడీ సిలిండర్లే ఈ మాఫియాకు పెట్టుబడి
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వందల మంది గ్యాస్ అక్రమ వ్యాపారం
- పేలుళ్ల ముప్పు తెలిసినా ఆగని అక్రమార్కులు
- అధికారుల కళ్ల ముందే అక్రమ గ్యాస్ మాఫియా.. దాడులు అరుదు

క్రైం కౌంటర్, సబ్ ఎడిటర్

### రూల్స్ బ్రేక్.. ప్రాణాలు వీక్

నిబంధనల ప్రకారం గ్యాస్ రీఫిల్లింగ్ అనేది అత్యంత ప్రమాదకరమైన ప్రక్రియ. దీనికి ప్రత్యేకమైన ల్యాబ్‌లు, నిపుణులు, రక్షణ పరికరాలు అవసరం. కానీ ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని పలు నివాస ప్రాంతాలు, ఆటోనగర్‌లు, ప్రధాన రహదారుల పక్కన ఎలాంటి అనుమతులు లేకుండా, కనీస భద్రతా ప్రమాణాలు పాటించకుండా ఈ అక్రమ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది.

?పెద్ద సిలిండర్ల నుండి చిన్న సిలిండర్లలోకి, ఆటోల్లోకి ఎలాంటి సేఫ్టీ వాల్వ్ లేకుండా, కేవలం పైపుల ద్వారా గ్యాస్ బదిలీ చేస్తున్నారు. దట్టమైన జనాభా ఉండే ప్రాంతాల్లో, కిరాణా షాపుల వెనుక, రేకుల షెడ్లలో ఈ రీఫిల్లింగ్ కేంద్రాలు నడుస్తున్నాయి. చిన్న పొరపాటు జరిగినా భారీ పేలుడు సంభవించి అమాయక ప్రాణాలు గాల్లో కలవడం ఖాయం.

### గల్లీ గల్లీలోనూ మృత్యు వ్యాపారం..!

?ఉమ్మడి గుంటూరు జిల్లాలో అక్రమ గ్యాస్ రీఫిలింగ్ దందా ఒక వ్యవస్థీకృత నేరంగా మారిపోయింది. ఎక్కడో ఒకచోట రహస్యంగా సాగే ఈ వ్యాపారం.. ఇప్పుడు గల్లీ గల్లీకీ పాకింది. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా వందల సంఖ్యలో వ్యక్తులు ఎటువంటి అనుమతులు, కనీస భద్రతా ప్రమాణాలు లేకుండా ఈ ప్రమాదకర వ్యాపారంలోకి దిగారు. కేవలం కొద్దిపాటి లాభాల కోసం వేలాది మంది ప్రజల ప్రాణాలను పణంగా పెడుతున్నారు. ?గతంలో ఊరు శివార్లలో మాత్రమే సాగే ఈ అక్రమ రీఫిలింగ్, ఇప్పుడు పట్టణాలు, గ్రామాలనే తేడా లేకుండా నివాస గృహాల మధ్యకే వచ్చేసింది.

### కాసుల కక్కుర్తి.. సబ్సిడీకి గండి

ప్రభుత్వం ?గృహ అవసరాల కోసం ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌లో తక్కువ ధరకు కొనుగోలు చేసి, వాటిలోని గ్యాస్‌ను వాణిజ్య సిలిండర్లలోకి నింపి భారీ ధరలకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, ఆటోలకు తక్కువ ధరకే గ్యాస్ ఇస్తామంటూ ఆశ చూపిస్తూ భారీగా లాభాలు గడిస్తున్నారు. దీంతో ప్రభుత్వానికి ఆదాయ నష్టం, నిజమైన వినియోగదారులకు గ్యాస్ కొరత ఏర్పడుతోంది. ప్రభుత్వం సబ్సిడీ సొమ్మును దారుణంగా పక్కదారి పట్టిస్తూ.. ప్రజల ప్రాణాలతో దర్జాగా చెలగాటమాడుతున్నారు.

### నిద్రమత్తులో విజిలెన్స్, సివిల్ సప్లై, పోలీస్ అధికారులు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అక్రమ గ్యాస్ రీ-ఫిల్లింగ్ మాఫియా జరుగుతున్నా విజిలెన్స్, సివిల్ సప్లై, పోలీస్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదనే ఆరోపణలు విన వస్తున్నాయి. ప్రమాదం జరిగి ప్రాణాలు పోయాక స్పందించడం కంటే.. ముందే మేల్కొని ఈ ముఠాల గుట్టు రట్టు చేయాల్సిన అవసరం అధికారులకు ఎంతైనా ఉంది.

?"ఈ అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్ కేంద్రాలు టైం బాంబుల లాంటివి. అధికారులు ఇప్పటికైనా నిద్ర మత్తు వదిలి, క్షేత్రస్థాయిలో ముమ్మర తనిఖీలు చేపట్టి ఈ అక్రమ దందాకు అడ్డుకట్ట వేయాలి. లేదంటే జరిగే ప్రమాదాలకు అధికారులదే బాధ్యత వహించాల్సి ఉంటుంది.

---

### వికాసిత్ భారత్ లక్ష్యంలో

# యువతదే కీలక పాత్ర

## - రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



క్రైం కౌంటర్, సబ్ ఎడిటర్ దేశ నిర్మాణంలో విద్యావంతులైన యువతదే అత్యంత కీలక భూమిక అని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పష్టం చేశారు. మంగళవారం విశాఖపట్నంలోని కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకకు రాష్ట్రపతి ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ.. 'తాను కూడా ఒక మారుమూల గ్రామం నుంచి వచ్చిన మొదటి గ్రాడ్యుయేట్‌ను. నేడు ఇంతమంది యువతీ యువకులకు పట్టాలు అందించడం ఎంతో సంతోషాన్నిస్తోంది' అని భావోద్వేగంగా పేర్కొన్నారు. ఉన్నత శిఖరాలను అధిరోహించే క్రమంలో సమాజంలో ఇంకా వెనుకబడి ఉన్న అట్టడుగు వర్గాలను మరవకూడదని ఆమె విద్యార్థులకు హితవు పలికారు. 'మీరు జీవితంలో ముందుకు వెళ్లడమే కాదు.. ఒక్కసారి వెనక్కి తిరిగి చూస్తే అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్న ఎందరో పేదలు, అట్టడుగు వర్గాల వారు కనిపిస్తారు. వారిని ప్రోత్సహించడంలో మీ వంతు సహకారం అందించాలి' అని పిలుపునిచ్చారు. 'వికాసిత్ భారత్' లక్ష్య సాధన దిశగా యువత పాత్ర ఎంతో కీలకమని, దేశ మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం లాంటి మహానుభావుల జీవితాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని ద్రౌపది ముర్ము ఆకాంక్షించారు.

# ఎస్పీ వకుల్ జిందల్ ని కలిసిన రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ..



క్రైం కౌంటర్, సబ్ ఎడిటర్ ఇటీవల రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన భాష్యం రామకృష్ణ మంగళవారం గుంటూరు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా పోలీసు సూపరింటెండెంట్ వకుల్ జిందల్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భాష్యం రామకృష్ణ ఎస్పీకి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైనందుకు ఎస్పీ కూడా భాష్యం రామకృష్ణ కు అభినందనలు తెలిపారు. ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజా సంక్షేమం, సమాజాభివృద్ధికి పరస్పర సహకారంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

---

## యూఎస్ సుప్రీంకోర్టులో ట్రంప్‌నకు చుక్కెదురు..

**న్యూయార్క్, జూన్ 30:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు అమెరికా సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. బర్త్‌రైట్ సిటిజన్‌షిప్‌ను అమెరికా సుప్రీంకోర్టు సమర్థించింది. అమెరికాలో అక్రమంగా లేదా తాత్కాలిక ప్రాతిపదికన నివసిస్తున్న తల్లిదండ్రులకు పుట్టే పిల్లలకు పౌరసత్వాన్ని నిరాకరిస్తూ ట్రంప్ జారీ చేసిన కార్యనిర్వాహక ఉత్తర్వులను సుప్రీంకోర్టు కొట్టివేసింది. అమెరికా గడ్డపై జన్మించిన దాదాపు ప్రతి ఒక్కరికీ అమెరికన్ పౌరసత్వ హక్కును కొనసాగించేలా 6-3 మెజారిటీతో తీర్పు వెలువరించింది.

గుంటూరు, ప్రకాశం, విజయవాడ, కాకినాడ, అనంతపూర్, కడప ఎడిషన్లతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న క్రైం కౌంటర్ దినపత్రికలో వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. 9849707349

# బాలికల భద్రతే లక్ష్యం..

## సత్తెనపల్లిలో అవగాహన కార్యక్రమం





ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు, సత్తెనపల్లి న్యాయ సేవాధికార మండలి కమిటీ చైర్మన్,మరియు సీనియర్ సివిల్ జడ్జి వి.విజయ్ కుమార్ రెడ్డి గారి సూచనలతో సత్తెనపల్లి పట్టణంలోని బీసీ బాలికల వసతి గృహంలో మంగళవారం ఉదయం 'గుడ్ టచ్ –బ్యాడ్ టచ్'అనే అంశంపై న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్యానెల్ అడ్వకేట్ దివ్వెల శ్రీనివాసరావు మాట్లాడుతూ, నేటి పరిస్థితుల్లో బాలికలు తమ భద్రతపై పూర్తి అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమని అన్నారు. మంచి స్పర్శ, చెడు స్పర్శ మధ్య తేడాను గుర్తించడం ద్వారా ప్రేమ పేరుతో లేదా ఇతర రూపాల్లో జరిగే మోసాలు, వేధింపుల నుంచి తమను తాము రక్షించుకునే అవకాశం ఉంటుందని వివరించారు.ఇటీవల బాలికల హాస్టళ్ల లో జరిగిన కొన్ని సంఘటనలను ఉ దాహరణగా ప్రస్తావిస్తూ, అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని విద్యార్థినులకు వివరించారు.పారా లీగల్ వాలంటీర్ అట్లూరి జ్యోతి మాట్లాడుతూ, ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా లేదా వేధింపులకు గురైనా వెంటనే 1098 చైల్డ్ హెల్ప్ లైను టోల్ ఫ్రీ నెంబర్ కి సమాచారం ఇవ్వాలని సూచించారు. బాధితుల వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతారని, భయపడకుండా ఫిర్యాదు చేయాలని విద్యార్థినులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో బీసీ బాలికల వసతి గృహం ఇన్చార్జి వార్డెన్ సంగీత, విద్యార్థినీలు పారా లీగల్ వాలంటీర్లు షేక్ సుభాని, అట్లూరి జ్యోతి తదితరుల పాల్గొన్నారు.

# షైనింగ్ స్టార్స్‌ను సత్కరించిన మంత్రి నారా లోకేశ్



**క్రైమ్ కౌంటర్ గుంటూరు బ్యూరో (కట్టా నాగరాజు )** ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులే విద్యా వ్యవస్థకు బ్రాండ్ అంబాసిడర్లని మంత్రి నారా లోకేశ్ అన్నారు. అమరావతిలో నిర్వహించిన 'షైనింగ్ స్టార్స్' సత్కార కార్యక్రమంలో ఆయన పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పదో తరగతి 55 మంది షైనింగ్ స్టార్స్‌కు రూ.30 వేల నగదు బహుమతి, మెడల్, ప్రశంసాపత్రం అందజేశారు. అలాగే ఇంటర్మీడియట్‌లో ప్రతిభ చూపిన 61 మంది షైనింగ్ స్టార్స్‌కు ల్యాప్‌టాప్‌లు, మెడల్స్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ విద్యా విధానం గురించి చర్చ జరిగేలా సంస్కరణలు చేపట్టామని చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరంలో ప్రైవేట్ పాఠశాలల నుంచి రెండు లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యాశాఖలో పలు సంస్కరణలు చేపట్టామని, వాటి ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి ఉత్తీర్ణత శాతం పెరిగిందని తెలిపారు. ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల కోసం ఎవరూ ముందుకు రాకపోయినా, ఇప్పుడు సీట్ల కోసం సిఫార్సులు వచ్చే పరిస్థితి ఏర్పడిందని అన్నారు.
ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థలో రాజకీయాలకు చోటు ఉండకూడదని నిర్ణయించామని, పాఠశాలల్లో రాజకీయ ప్రచారానికి అవకాశం ఇవ్వబోమని చెప్పారు. వ్యక్తిగత రాజకీయ ప్రయాణాన్ని ప్రస్తావిస్తూ, 2019లో మంగళగిరి నియోజకవర్గంలో 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయానని, తొలి రోజు బాధ కలిగినా ఆ తర్వాత అదే తనలో మరింత కసిని పెంచిందని చెప్పారు. విద్యా రంగంలో మార్పు తీసుకురావడానికి రెండేళ్లు కష్టపడ్డానని, ఇప్పుడు ఆ ఫలితాలు కనిపిస్తున్నాయని లోకేష్ పేర్కొన్నారు

# తాడిశెట్టి సేవలు మరువలేనివి ఎంఈఓ ఏ కుల





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** 31 సంవత్సరాలుగా విద్యారంగంలో సెకండ్ గ్రేడ్ టీచర్ గా, స్కూల్ అసిస్టెంట్ గా ఉత్తమ ప్రధాన ఉపాధ్యాయునిగా, ఉత్తమ ఉపాధ్యాయులుగా మండల విద్యాశాఖ అధికారి గా విశిష్ట సేవలందించి మంగళవారం పదవి విరమణ చేశాన పెదకూరపాడు మండల విద్యాశాఖ అధికారి తాడిశెట్టి సత్యనారాయణ సేవలు మరువలేనివని పెదకూరపాడు మరియు అచ్చంపేట మండల విద్యాశాఖ అధికారి ఏకుల ప్రసాదరావు మంగళవారం అన్నారు. కార్యక్రమానికి ప్రసాదరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బెల్లంకొండ గోపాలరావు, నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ రాష్ట్ర డైరెక్టర్ మద్దిరాల గంగాధర్, తెదేపా పల్నాడు జిల్లా ఉపాధ్యక్షురాలు షేక్ ముంతాజ్, రాష్ట్ర సీనియర్ మహిళా నేత గంగినేని లీలావతి, పెదకూరపాడు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కాకాని రమణ, 75 తాళ్లూరు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, గారపాడు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శివ నాగేశ్వరరావు, సెంటెన్స్, కాకతీయ, విద్యా విహార్, చైతన్య, వివేకానంద ప్రైవేట్ స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు అధినేత సిస్టర్ అర్పిత , లలిత బాబు మాస్టర్, కవిత మేడం, నోముల కోటేశ్వరరావు, శిరీష మేడం, మాస్టర్ నయమతుల్లా, పెదకూరపాడుమాజీ సర్పంచ్ గుడిపూడి రాజు పెదకూరపాడు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు పాఠశాలలో ఉపాధ్యాయులు తదితరులు బారి ఎత్తున పాల్గొన్నారు.

# మంచి మనసున్న అధికారి తాడిశెట్టి




**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** పెదకూరపాడు మండల విద్యాశాఖ అధికారి తాడిశెట్టి సత్యనారాయ ను ఆయన పదవీ విరమణ మహోత్సవం సందర్భంగా మంగళవారం ఘనంగా సన్మానించారు పెదకూరపాడు నియోజకవర్గ క్రైంకౌంటర్ తెలుగు దినపత్రిక నియోజకవర్గ ఇన్చార్జి క్రైంకౌంటర్ కోటేశ్వరరావు . మంచి మనసున్న విద్యాశాఖ అధికారి, పాత్రికేయలను గౌరవంగా పలకరించే మంచి మనిషి, పాత్రికేయులకు ఆపదలో సహాయం చేసే ఆపద్బాంధవుడు పెదకూరపాడు మండల విద్యాశాఖ అధికారి తాడిశెట్టి సత్యనారాయణ ను పాత్రికేయులు మరువలేర న్నారు. ఆయన కుటుంబంతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోటేశ్వరరావు హృదయపూర్వకంగా కోరుకున్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కర్రి గోపి పై దాడి కి యత్నించిన బూత్ ఏజెంట్ కంబాల హనుమయ్య- సచివాలయం నుండీ వెళ్ళిపోవాలంటూ కుర్చీతో దాడి



**(బెల్లంకొండ: )(క్రైమ్ (కౌంటర్ )నాయక్).** ఓట్ల ఎన్యుమరేషన్ ఫారాలను బూత్ లెవెల్ అధికారికి ఇచ్చేందుకు సచివాలయం కు వచ్చిన వైయస్సార్సీపి కార్యకర్తపై తెలుగుదేశంకు చెందిన బూత్ లెవెల్ ఏజెంట్ దౌర్జన్యానికి దిగి, దాడి చేశాడు. ఈ ఘటన బెల్లంకొండ మండలంలోని వెంకటాయపాలెం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ కార్యకర్త కర్రీ గోపి వారి కుటుంబ సభ్యులకు చెందిన ఓట్ల వెరిఫికేషన్ పత్రాలను సచివాలయంలో ఉన్న బిఎల్ఓకు ఇచ్చేందుకు వెళ్ళాడు. ఈ క్రమంలో ఓటర్ల కుటుంబ సభ్యుల వివరాలు బిఎల్ఓ కి చెప్తున్నాడు. ఈ సమయంలో అక్కడే ఉన్న టిడిపి బూత్ లెవెల్ ఏజెంట్ కంబాల హనుమయ్య అరేయ్ ఇది మా సచివాలయం. మా ప్రభుత్వం ఇది. సచివాలయం వద్దకు రావడానికి నువ్వు ఎవడ్రా అంటూ. వైయస్సార్సీపీ కార్యకర్త గోపి పై దౌర్జన్యానికి దిగాడు. అక్కడే ఉన్న బిఎల్వోలు, గ్రామస్తులు వారిస్తున్నప్పటికీ మర్యాదగా బయటకు వెళ్లాలంటూ గోపి చొక్కా పట్టుకొని లాక్కుంటూ వచ్చాడు. ఎదురు తిరిగిన గోపి పై హనుమయ్య గొంతు పట్టుకొని నులిమాడు. అక్కడే ఉన్న కుర్చీ తీసుకుని మెడపై కొట్టడంతో గోపికి గాయాలయ్యాయి. స్థానికులు వారిస్తున్నప్పటికీ టిడిపి ఏజెంట్ గోపి పై రెచ్చిపోయాడు. దీంతో అక్కడే ఉన్న స్థానికులు ఇది ప్రభుత్వ కార్యాలయం, ఎవరైనా రావచ్చని హనుమయ్య పై వాదనకు దిగారు. సచివాలయం వద్దకు వచ్చిన వారిపై దౌర్జన్యానికి దిగడం ఏంటంటూ స్థానికులు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓట్ల వెరిఫికేషన్ ప్రక్రియలో వివరాలు ఇచ్చేందుకు వచ్చిన వారిపై దౌర్జన్యం చేయడం ఏమిటని.. దాడికి దిగిన టిడిపి ఏజెంట్ పై ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలంటున్నారు. ఈ ఘటనపై నియోజకవర్గ ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేస్తామని బాధితుడు కర్రి గోపి, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు తెలిపారు.

# పిఎస్ ను సన్మానించిన నందిగాం ఆశీర్వాదం



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** పెదకూరపాడు నియోజకవర్గంలోని అచ్చంపేట మండల మిట్టపాలెం గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉద్యోగ విరమణ షేక్ రసూల్ మంగళవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆయనను అచ్చంపేట తెదేపా మండల పార్టీ అధ్యక్షులు నందిగామ ఆశీర్వాదం పంచాయతీ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# వేటపాలెంలో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం

**109 శాతం లక్ష్య సాధన -- వైద్యాధికారిణి డాక్టర్ ఎం. ప్రియాంక**



**వేటపాలెం, జూన్ 30 (క్రైమ్ కౌంటర్):** వేటపాలెం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జూన్ 28, 29, 30 తేదీల్లో నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం పూర్తిగా విజయవంతమైందని వైద్యాధికారిణి డాక్టర్ ఎం. ప్రియాంక తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐదేళ్లలోపు నిర్దేశించిన 3,326 మంది చిన్నారులకు గాను 3,649 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయించి 109 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు ఆమె వెల్లడించారు. ఈ అత్యుత్తమ పనితీరుకు జిల్లా అధికారుల మన్ననలు లభించినట్లు పేర్కొన్నారు.అలాగే రెండో, మూడో రోజులైన సోమవారం, మంగళవారం నిర్వహించిన గృహ సందర్శనల్లో నిర్దేశించిన 14,725 గృహాలకు బదులుగా 15,084 గృహాలను సందర్శించి, మొదటి రోజు పోలియో చుక్కలు వేయించుకోని పిల్లలను గుర్తించి వారికి చుక్కలు వేయించినట్లు తెలిపారు.జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, ఉద్యోగులు, పిల్లల తల్లిదండ్రులు, అలాగే కార్యక్రమానికి విశేష సహకారం అందించిన మీడియా ప్రతినిధులకు డాక్టర్ ఎం. ప్రియాంక ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా ఎంఈఓ తాడిశెట్టి సత్యనారాయణ పదవి విరమణ మహోత్సవం

**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** పెదకూరపాడు మండల విద్యాశాఖ అధికారి తాడిశెట్టి సత్యనారాయణ పదవీ విరమణ మహోత్సవం ఘనంగా మంగళవారం నిర్వహించారు.

1995లో ఉపాధ్యాయ వృత్తిని చేపట్టిన ఆయన అంచలంచెలుగా ఎదుగుతూ వివిధ హోదాల్లో ఉపాధ్యాయ పదవులు నిర్వహించారు. మొట్టమొదటిగా ఆయన తన స్వగ్రామం తాడికొండ మండలం గరికపాడు స్కూల్ గ్రేడ్ టీచర్ గా వృత్తిని ప్రారంభించి, అదే మండలంలోని లామ్ గ్రామంలో యుపి స్కూల్ ప్రధానోపాధ్యాయులు, మరియు మేడికొండూరు మండలం సిరిపురం ప్రభుత్వ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు గా, తదుపరి నాదెండ్ల మండలం గణపవరం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా, అనంతరం పెదకూరపాడు మండల విద్యాశాఖ అధికారిగా వివిధ హోదాల్లో పదవీ బాధ్యతలు నిర్వహించి మంగళవారం పదవి విరమణ చేశారు. ఆయన కుటుంబం భగవంతుని దయతో ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఆయన శేష జీవితం సాఫీగా సాగాలని ఉపాధ్యాయులు నాయకులు కోరుకున్నారు. ఎంఈఓ తాడిశెట్టి మాట్లాడుతూ ఈ



31 సంవత్సరాల నా ఉపాధ్యాయ వృత్తిలో నామీద ఎనలేని ప్రేమ చూపించిన అధికారులకు ఉపాధ్యాయులకు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలం లోని వివిధ పార్టీల నాయకులు, ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునీలు భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు.

# ఎంఈఓ గా తాడిశెట్టి నిస్వార్థ సేవలు అందించారు అర్తిమల్ల రమేష్



**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** మండల విద్యాశాఖ అధికారి 2 గా విధులను నిర్వర్తించిన సత్యనారాయణ విధి నిర్వహణలో నిస్వార్థంగా తమ సేవలందించి పదవి విరమణ చేశారని జిల్లా మాజీ టిడిపి కార్యదర్శి అర్తిమల్ల రమేష్ మంగళవారం అన్నారు. ఆయన సేవలకు గుర్తుగా చిరుకానుకను అందించి దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అంటే ఎంతో ఉన్నతమైన వృత్తి అని అలాంటి రంగంలో సత్యనారాయణ మాస్టారు ఎన్నో సేవలు విద్యార్థులకు ఉపాధ్యాయులకు అందించి ఉద్యోగ విరమణ లో భాగంగా విశ్రాంతి తీసుకుంటున్నారని అన్నారు. మండల వ్యాప్తంగా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు హై స్కూల్ ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని ఆయనకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఏ కుల ప్రసాదరావు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మక్కెనసాగర్, 14వ డిసి సంఘం చైర్మన్ వడ్లమూడి అప్పారావు, నెల్లూరి మల్లికార్జునరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గి ఎస్సై గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన బి.గోపాల్ ను ఘనంగా సత్కరించిన డాక్టర్ కుక్కమూడి ప్రసాద్



**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి.పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా,దుర్గి పోలీస్ స్టేషన్ ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన బి.గోపాల్ ను మంగళవారంపల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ శాలవాలతో ఘనంగా సత్కరించి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ దుర్గి పోలీస్ స్టేషన్కు యంగ్ డైనమిక్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా బి.గోపాల్ బాధ్యతలు చేపట్టటం గర్వంగా ఉందని అన్నారు.దుర్గి పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని,ప్రజలకు పోలీసులకు మధ్య స్నేహ పూర్వక సంబంధాలు ఉండే విధంగా చూడాలని, ఎస్సీ ఎస్టీలపై దాడులు, అత్యాచారాలు జరిగినప్పుడు రిపోర్ట్ ఇచ్చిన వెంటనే ఎఫ్ఐఆర్ అయ్యేలా చూడాలని,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లోని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని, గ్రామాలలోని ఎస్సీ ఎస్టీ వర్గాల ప్రజలు నివసించే ప్రాంతంలో యువత చెడు వ్యసనాలకు లోనవుతున్నారని, వారు అసాంఘిక కార్యక్రమాలకు ఆకర్షితులవుతున్నారని అందుచేత పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అటువంటి ప్రాంతాలలో చట్టాల పట్ల అవగాహన కలిగే విధంగా,యువతను చైతన్యపరిచే కార్యక్రమాలు చేపట్టాలని ప్రతినెల చివరి వారంలో గ్రామాల్లో నిర్వహించే పౌరహక్కుల దినోత్సవం కార్యక్రమంలో పోలీస్ వారు హాజరయ్యే విధంగా చూడాలని సమస్యలను పరిష్కరించాలని ఆయనను కోరారు.ఎస్సై గోపాల్ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఎస్సై గోపాలకు అభినందనలు తెలియజేసిన వారిలో సీనియర్ దళిత నాయకుడు ఆరుమళ్ళ ఇశ్రాయేలు ఉన్నారు.

# ప్రజా ఆరోగ్యమే తెదేపా ప్రధాన ఎజెండా ఎంపీ భాష్యం రామకృష్ణ

**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు గుంటూరు అర్బన్ :** ప్రజా ఆరోగ్యమే ప్రధాన అజెండాగా తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ అన్నారు. మంగళవారం చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, ఆయన కుమారుడు ప్రత్తిపాటి శరత్ ఆధ్వర్యంలో చిలకలూరిపేటలోని ప్రత్తిపాటి గార్డెన్స్ లో గుంటూరు శంకర కంటి ఆసుపత్రి (జిల్లా అంధత్వ నివారణ సంస్థ) గుంటూరు వారి సౌజన్యంతో ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వహించిన 44వ ఉచిత మెగా కంటి వైద్య శిబిరం మరియు ఉచిత కళ్ళజోళ్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ల చొరవతో ప్రతి ఒక్క సామాన్యుడికి ఆరోగ్యం అందించాలనే సంకల్పంతో తెలుగుదేశం ప్రభుత్వం సంజీవని పేరుతో పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. దీనిని వినియోగించుకుని ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఆనందంగా జీవించాలన్నారు. సేవాభావంతో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్యశిబిరం నిర్వహించడం ముదావహమన్నారు. ప్రజాహితమే లక్ష్యంగా ఇటువంటి వైద్యశిబిరాలు నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు. శిబిరంలో వందలాది మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి తగిన సూచనలు అందించిన వైద్యబృందానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. అనంతరం కళ్ళజోళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# చిన్నారిని దీవించిన అర్తిమల్ల రమేష్ :



**క్రైం కౌంటర్ కోటేశ్వరావు పెదకూరపాడు నియోజకవర్గం :** పెదకూరపాడు మండలం లగడపాడు గ్రామానికి చెందిన మైనేని వెంకట శివ కుమార్తె నూతన వస్త్ర బహుకరణ సందర్భంగా పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పెదకూరపాడు మాజీ మండల అధ్యక్షులు అర్తిమల్ల రమేష్ కార్యక్రమానికి హాజరై చిన్నారిని దీవించారు కార్యక్రమంలో డీసీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, ఎక్స్ ఎంపీపీ గల్లా బాబురావు నియోజకవర్గ తెలుగు యువత నాయకులు మక్కెనసాగర్, సీనియర్ నాయకులు నెల్లూరు మల్లికార్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పోకిరీలను ధైర్యంగా ఎదుర్కోవాలి.. ఘట్‌కేసర్ ఘటనపై బాధితుడి సోదరి పోస్ట్

**జూన్ 30 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఘట్‌కేసర్ పోకిరీల వ్యవహారంలో పోలీసుల విచారణ కొనసాగుతోంది. కారులో వెళుతున్న కుటుంబాన్ని పోకిరీలు వెంటపడి వేధింపులకు గురి చేసిన విషయం తెలిసిందే. ఆరుగురు ఆకతాయిలు రాత్రి సమయంలో కారును వెంబడించి దాడులకు పాల్పడ్డారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన మల్కాజిగిరి పోలీసులు పోకిరీల కోసం విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. పోకిరీల వేధింపులపై బాధితుడి సోదరి భార్గవి సోషల్ మీడియాలో రీల్స్ పోస్ట్ చేయడంతో వైరల్‌గా మారింది. తన అన్న కుటుంబసభ్యులు కారులో హైదరాబాద్‌కు వస్తున్న సమయంలో కొందరు వ్యక్తులు ఏవిధంగా ఇబ్బందులు పెట్టారు, వారి హంగామాతో కారులోని వారు ఎలాంటి ఆందోళనకు గురయ్యారనే విషయాన్ని భార్గవి సోషల్ మీడియాలో చెప్పుకొచ్చారు.రాత్రి 8 గంటల సమయంలో మా అన్న.. కుటుంబంతో కలిసి హైదరాబాద్‌కు వస్తున్నారు. బీబీనగర్ నుంచి ఘట్‌కేసర్ ఔటర్ రింగ్ రోడ్డు వరకు కొందరు వ్యక్తులు వెంటపడ్డారు. అదే సమయంలో వారి హంగామాపై మా అన్న వెంటనే నాకు సమాచారం ఇచ్చారు. పోకిరీలు చేస్తున్న రచ్చతో కారులో ఉన్న పిల్లలు, మా వదిన వాళ్లు తీవ్రంగా భయపడ్డారు. కార్‌పై పదే పదే దాడి చేస్తూ ఆపాలంటూ హల్‌చల్ చేశారు. పోకిరీల దాడి నుంచి తప్పించుకుంటూనే మా అన్న డయల్ 100కి ఫోన్ చేశారు. పోలీసులు వచ్చేలోగానే మా అన్న ఔటర్ రింగ్ రోడ్డుపైకి వచ్చేశాడు. మూడు బైకులపై వెంటపడ్డ ఆకతాయిలకు సంబంధించిన వీడియోలను రీల్స్ రూపంలో సోషల్ మీడియాలో పోస్ట్ చేశాను. సోషల్ మీడియాలో పోస్ట్ వైరల్ కావడంతో పోలీసులు వెంటనే స్పందించారు. పోకిరీలు చేస్తున్న ఆగడాలను మనకెందుకులే అని వదిలిపెడితే వాళ్లు రెచ్చిపోతున్నారు. ఎవరైనా ఇలాంటి వేధింపులకు గురైతే వెంటనే పోలీసులతోపాటు సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టండి. పోకిరీలు ఏదో చేస్తారని భయపడాల్సిన అవసరం లేదు. వారి వీడియోలని పోస్ట్ చేసినందుకు నాకు భయం లేదు. వీడియో పోస్ట్ చేయడం వల్ల పోకిరీలు ఏదో చేస్తారని మా కుటుంబ సభ్యులు భయపడుతున్నారు. ప్రతి ఒక్క అమ్మాయి కూడా ధైర్యంగా ఇలాంటి వాటిని ఎదుర్కోవాలి. ఆకతాయిలకు సరైన రీతిలో బుద్ధి చెప్తేనే మరొకసారి వాళ్లు ఇలాంటి పనులు చేయరు.




# వేటపాలెం తహసీల్దార్ కార్యాలయంపై విజిలెన్స్, ఏసీబీ విచారణ జరపాలి: డాక్టర్ గుదే రాజారావు




**వేటపాలెం, జూన్ 30 (క్రైమ్ కౌంటర్):** వేటపాలెం మండల తహసీల్దార్ కార్యాలయంలో జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్న అవినీతి, అక్రమాలపై విజిలెన్స్, అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)తో సమగ్ర విచారణ చేపట్టాలని బహుజన సమాజ్ పార్టీ బాపట్ల పార్లమెంట్ ఇన్‌చార్జి డాక్టర్ గుదే రాజారావు డిమాండ్ చేశారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, అసైన్డ్ భూములను చట్టవిరుద్ధంగా పట్టా భూములుగా మార్చడం, అడంగల్, 1-బి, ఆన్‌లైన్ భూ రికార్డుల్లో పేర్లు మార్పులు చేయడం, ప్రభుత్వ భూములను ప్రైవేటు పట్టా భూములుగా మ్యుటేషన్ చేయడం వంటి అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ చర్యల వల్ల పేదల భూ హక్కులకు భంగం కలగడంతో పాటు ప్రభుత్వ ఆస్తులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. మండల పరిధిలో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు సమర్థవంతమైన చర్యలు తీసుకోవడం లేదని, ప్రభుత్వ భూముల ఆక్రమణలను అడ్డుకోవడంలో కూడా నిర్లక్ష్యం కనిపిస్తోందని విమర్శించారు. వేటపాలెం తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన అన్ని భూ మ్యుటేషన్లపై ప్రత్యేక విచారణ చేపట్టాలని, అసైన్డ్, ప్రభుత్వ భూముల రికార్డుల్లో జరిగిన మార్పులను సమీక్షించి అక్రమాలను రద్దు చేయాలని ఆయన కోరారు. అక్రమాలకు బాధ్యులైన అధికారులు, సిబ్బందిపై చట్టపరమైన, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాపై ప్రత్యేక దాడులు నిర్వహించి బాధ్యులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములను పరిరక్షించి అర్హులైన లబ్ధిదారులకు న్యాయం చేయడంతో పాటు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేందుకు ప్రభుత్వం వెంటనే స్పందించి పారదర్శక విచారణ జరిపించి, తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డాక్టర్ గుదే రాజారావు విజ్ఞప్తి చేశారు.

# మద్దు వారి నూతన వస్త్ర బహూకరణ లో పాల్గొన్న గజ్జల



**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు సత్తెనపల్లి నియోజకవర్గం :** సత్తెనపల్లి రూరల్ మండలం కంటే పూడి గ్రామంలో మద్దు రాజశేఖర్ శివ పార్వతి ల కుమారుడు, కుమార్తె, రోహిత్, జయశ్రీ ల నూతన వస్త్ర బహూకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు సత్తనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి. ఈ సందర్భంగా చిరంజీవులను దీవించారు . ఈ కార్యక్రమంలో కళ్ళం విజయ భాస్కర్ రెడ్డి, కొర్లకుంట వెంకటేశ్వర్లు, జంగా మల్లిఖార్జునరెడ్డి, కొమెర శివశంకర్, గురవయ్య, కాకి హనుమంతరావు, అశోక్, రామ్ దాసు,నామాల నాగార్జున, మద్దు పురుషోత్తం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పరుచూరి సాగర్ కి ఆర్థిక సాయం అందజేసిన మండవ చారిటబుల్ ట్రస్ట్

**క్రైం కౌంటర్ న్యూస్, కారంపూడి :** పల్నాడు జిల్లా,కారంపూడి మండల పరిధిలోని ఒప్పిచర్ల గ్రామానికి చెందిన పరుచూరి సాగర్ వ్యవసాయం చేసుకుంటూ ట్రాక్టర్ డ్రైవర్ గా కుటుంబాన్ని పోషించుకునే వాడు,కొంతకాలం క్రితం అనారోగ్య కారణంగా షుగర్ రావడం వల్ల తన రెండు కాళ్ళను డాక్టర్లు తొలగించడంతో తన కుటుంబాన్ని పోషించుకోవడం కష్టంగా మారింది. అదే సమయంలో మండవ చారిటబుల్ ట్రస్ట్ బృందం సాగర్ కుటుంబ పరిస్థితి గమనించి వెంటనే మండవ చారిటబుల్ ట్రస్ట్ అధినేత మండవ రవికి సమాచారం తెలియజేయగా ఆయన వెంటనే స్పందించి తన మండవ చారిటబుల్ ట్రస్ట్ బృందంతో కలసి ఒప్పిచర్ల గ్రామం చేరుకొని సాగర్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని సాగర్ నీ పరామర్శించి 10వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. అలాగే మండవ రవి మాట్లాడుతూ ఆరోగ్యం బాగాలేదని దిగులు చెంది మనసు పాడు చేసుకోవద్దని పరిస్థితులు వాటి అంత టైం సర్దుకుంటాయని ఏమైనా ఇబ్బందికరమైన పరిస్థితులు తలెత్తితే మండవ చారిటబుల్ ట్రస్ట్ తమ కుటుంబానికి ఎప్పుడు అండగా ఉ ంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,గ్రామస్తులు పాల్గొన్నారు.



# మేడూరి బాపనయ్యకు ఘన వీడ్కోలు ప్రముఖుల నివాళులతో అంత్యక్రియలు



**చీరాల, జూన్ 30 (క్రైమ్ కౌంటర్):** చీరాల పట్టణ ప్రముఖుడు, ప్రముఖ ఛార్టర్డ్ అకౌంటెంట్, రోటేరియన్ మేడూరి బాపనయ్య (98) మృతి పట్ల పట్టణం విషాదంలో మునిగిపోయింది. ఆదివారం కన్నుమూసిన ఆయనకు మంగళవారం పట్టణంలోని పాపరాజు తోటలో ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, సామాజిక సేవకులు, రోటరీ సభ్యులు, అభిమానులు హాజరై పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ క్రమశిక్షణ, సమయపాలన, సేవా దృక్పథానికి మేడూరి బాపనయ్య మారుపేరుగా నిలిచారని కొనియాడారు. చీరాల అభివృద్ధికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఇండోర్ స్టేడియం నిర్మాణానికి ప్రధాన దాతగా విశేష సహకారం అందించి క్రీడారంగ అభివృద్ధికి తోడ్పాటునందించారని గుర్తుచేశారు. రోటరీ సభ్యునిగా చీరాలతో పాటు జిల్లా స్థాయిలోనూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. చీరాల అవోపా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వైశ్య విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించే శాశ్వత విద్యానిధి ఏర్పాటుకు ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని, అలాగే చీరాల టాక్స్ బార్ అసోసియేషన్ అభివృద్ధిలో ఆయన నాయకత్వం కీలక పాత్ర పోషించిందని వక్తలు పేర్కొన్నారు. 98 ఏళ్ల జీవితంలో విలువలు, సేవా తత్వం, క్రమశిక్షణతో సమాజానికి ఆదర్శంగా నిలిచిన మేడూరి బాపనయ్య భావితరాలకు స్ఫూర్తిగా నిలిచిపోతారని వారు అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు

# అంగవైకల్యంతో బాధపడుతున్న కాలే సత్యంకు ఆర్థిక సహాయం అందజేసిన మండవ చారిటబుల్ ట్రస్ట్



**క్రైం కౌంటర్ న్యూస్, కారంపూడి.కోట దివాకర్.** పల్నాడు జిల్లా, కారంపూడి మండల కేంద్రమైన కారంపూడి ఎస్సీ కాలనీలోని కాలే సత్యం పుట్టుకతో అంగవైకల్యంతో బాధపడుతుండేవాడు,సత్యం మంచి చెడులు అమ్మమ్మ, తాతయ్య చూసుకుంటూ జీవనం సాగించేవారు. కాలక్రమమైన కుటుంబం ముందుకు సాగడం కష్టంగా మారిన తరుణంలో వారి కుటుంబ ఆర్థిక ఇబ్బందులు గమనించిన మండవ చారిటబుల్ ట్రస్ట్ బృందం విషయాన్ని మండవ చారిటబుల్ ట్రస్ట్ అధినేత మండవ రవికి తెలియజేయగా అయిన వెంటనే కారంపూడి చేరుకొని కాలే సత్యం కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ అవసరాలకు ఆర్థిక సహాయంగా 10వేల రూపాయలను అందజేశారు. తగినంతరం ఆయన మాట్లాడుతూ అంగవైకల్యంతో బాధపడే వారిని ఇంటికి మాత్రమే పరిమితం చేయకుండా ఇంటి బయట చుట్టూ ఉన్న మనుషులతో నవ్వుకుంటూ పలకరిస్తే వారి బాధను మరచి సంతోషంగా ఉంటారని తెలియజేశారు. అలాగే మండవ చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి పదిమందికి సహాయం చేయడం తనకు దక్కిన గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీ పెద్దలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఎంఈఓ తాడిశెట్టిని సన్మానించిన ఏటుకూరి బ్రహ్మయ్య



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** పెదకూరపాడు మండలంలో మండల విద్యాశాఖ అధికారిగా విధులు నిర్వహించి మంగళవారం పదవి విరమణ చేపట్టిన విద్యాధికారి తాడిశెట్టి సత్యనారాయణను పెదకూరపాడు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బ్రహ్మయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన అధికారి సత్యనారాయణని, పెదకూరపాడు మండలంలో ఆయన సేవలు ఉపాధ్యాయ వృత్తికే గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మద్దినేని వెంకట సత్యనారాయణ, నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్మెంట్ స్టేట్ డైరెక్టర్ మద్దిరాల గంగాధర్, యువ నాయకుడు హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ అన్నా ప్రసాద్, మైనార్టీ సీనియర్ నాయకులు మిలటరీ మౌలాలి, రాయపూడి సాంబశివరావు మాస్టర్, గల్ల శివ నాగరాజు, గంగినేని లీలావతి తదితరులు పాల్గొన్నారు.

# గురువు ఋణం తీర్చుకున్న శిష్యుడు!

## -సూర్యాపేట ఎస్పీ కే. నరసింహ చేతుల మీదుగా ఉపాధ్యాయుడికి ఘన సత్కారం

## -జడ్పీహెచ్ఎస్ చిన్నకొండూరులో దోటి రాములు అండాలుకు ఆత్మీయ వీడ్కోలు

**జూన్ 30 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేసే గురువుల సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని సూర్యాపేట జిల్లా ఎస్పీ కే. నరసింహ (ఐపీఎస్) కొనియాడారు. చౌటుప్పల్ మండలం చిన్నకొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో భౌతికశాస్త్ర స్కూల్ అసిస్టెంట్‌గా సుదీర్ఘ సేవలందించి పదవీ విరమణ చేసిన దోటి రాములు అండాలు ఆత్మీయ వీడ్కోలు సమావేశం మంగళవారం పాఠశాల ఆవరణలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై, తన పూర్వ గురువును శాలువాతో ఘనంగా సత్కరించారు. ?ఈ సందర్భంగా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ.. తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువు ఉద్యోగ విరమణ మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొనడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానంటూ భావోద్వేగానికి లోనయ్యారు. రాములు అండాలు తన సుదీర్ఘ సేవా కాలంలో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చారని ప్రశంసించారు. అనంతరం పదవీ విరమణ పొందిన దోటి రాములు అండాలు మాట్లాడుతూ.. తన విధి నిర్వహణకు సహకరించిన విద్యాశాఖ అధికారులు, సహచర ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, ప్రజాప్రతినిధులు, పూర్వ విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొని ఉపాధ్యాయ దంపతులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు అందజేశారు.



Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Sub Editor. Gunturu Ramesh, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2“.Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.



PRGI: APTEL/25/A2843

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 205 ప్రకాశం, బుధవారం 01- 07 - 2026 పేజిలు : 4 వెల. 2




## రాచర్ల ఎస్సై కోటేశ్వరరావు బదిలీ



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ....మార్కాపురం జిల్లా....**మార్కాపురం జిల్లా రాచర్ల ఎస్సై కోటేశ్వరరావు బదిలీ అయ్యారు. ఎస్పీ హర్షవర్ధన్ రాజు మార్కాపురం జిల్లాలో నలుగురు ఎస్సైలను బదిలీ చేస్తూ సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. అందులో భాగంగా ఎస్సై కోటేశ్వరరావుని వెలిగండ్ల మండలానికి బదిలీ చేశారు. వెలిగండ్లలో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ కృష్ణ పావనిని విఆర్ కు పంపారు. తర్లుపాడు ఎస్సై బ్రహ్మనాయుడుని విఆర్ కు పంపగా ఆయన స్థానంలో శివ బసవరాజు బాధ్యతలు స్వీకరించనున్నారు....

## పెద్దవడుగూరులో విషాదం: అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్య



**పెద్దవడుగూరు, జూన్ 30:క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** మండల కేంద్రంలో మంగళవారం ఓ యువరైతు బలవన్మరణానికి పాల్పడటం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన అశోక్ కుమార్ రెడ్డి అనే యువరైతు వ్యవసాయం కోసం చేసిన అప్పులు తీరక, తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఈ క్రమంలోనే మంగళవారం తన పొలం వద్దకు వెళ్లి, అక్కడ పురుగుల మందు సేవించి అపస్మారక స్థితికి చేరుకున్నాడు.దీనిని గమనించిన తోటి రైతులు, స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పెద్దవడుగూరు ఎస్సై రాఘవేంద్రప్ప సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు అన్ని కోణాల్లోనూ దర్యాప్తు జరుపుతున్నట్లు వెల్లడించారు.

## పివి ఆర్ కి శ్రీ రామసాయిబాబా వెల్ఫేర్ సొసైటీ సేవా పురస్కారం



**క్రైం కౌంటర్ ప్రతినిధి కందుకూరు టౌన్,**సూర్య ఫ్యామిలీ రెస్టారెంట్ అధినేత పిడికిటి వెంకటేశ్వర్లు గత కొన్ని సంవత్సరాలుగా ప్రతిరోజు రాత్రి పూట మూగజీవాలకు ఆహారాన్ని అందిస్తున్నారు. పేదల వైద్యం కోసం, చదువు కోసం, దైవ కార్యక్రమములో తమ వంతు సహాయాన్ని అందిస్తున్నారు. 25 సంవత్సరాల క్రితం సూర్య ఫ్యామిలీ రెస్టారెంట్ ను స్థాపించి ఎంతోమందికి ఉపాధి కలిగిస్తున్నారు.మంగళవారం 25 సంవత్సరాల వసంతోత్సవం సందర్భంగా వారి సేవలను గుర్తించి శాలువాతో ఘనంగా సత్కరించి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు,డి ఎస్ పి బాలసుబ్రమణ్యం, ప్రముఖ వ్యాపారవేత్త వేముల సుకుమార గుప్తా ల సమక్షంలో సొసైటీ గౌరవ సలహాదారులు చక్కా వెంకట కేశవరావు, సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు చేతుల మీదుగా శ్రీ రామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ సేవా పురస్కారంను అందజేశారు. ఈ కార్యక్రమంలో కోటా కిషోర్ బాబు,గుర్రం చినఅల్లురయ్య (జి సి ఏ), బుల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముల్లా షరీఫ్ , ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా



**క్రైమ్ కౌంటర్ న్యూస్.....మార్కాపురం జిల్లా....** పొదిలి ఆర్టీసీ డిపో ప్రాంగణంలో ఉద్యోగ విరమణ పొందుతున్న శ్రీ ముల్లా షరీఫ్ ,ని ఘనంగా సన్మానించి,వారి సేవలను కొనియాడి.ఈ సందర్భంగా వారికి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ,ఆయురారోగ్యాలు,సుఖసంతోషాలు,కుటుంబ సమేతంగా ఆనందమయ జీవితం గడపాలని ఆకాంక్షించిన గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు , మరియు తదితరులు పాల్గొన్నారు...

## బొమ్మిరెడ్డి గురువరెడ్డి ,ని పరామర్శించిన మాజి ఎమ్మెల్యే అన్నా



**క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా.....**మార్కాపురం పట్టణంలోని తూర్పు విధి నందు మార్కాపురం పట్టణ యువజన అధ్యక్షుడు బొమ్మిరెడ్డి బాలకృష్ణరెడ్డి తండ్రి బొమ్మిరెడ్డి గురువరెడ్డి , అనారోగ్యంతో బాధపడుతు హాస్పిటల్ నందు చికిత్స అనంతరం వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు గురువరెడ్డి ,ని పరామర్శించడం జరిగింది.

## ఆరోగ్య కేంద్రాల పనితీరుపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి




**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 30:** చిన్నకోడూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కట్టా హైమావతి మంగళవారం ఆకస్మికంగా సందర్శించి, రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఓపీ రిజిస్టర్, హాజరు రిజిస్టర్‌లను పరిశీలించారు. మెడికల్ ఆఫీసర్ మరియు సీహెచ్‌వో సూపర్‌వైజర్లు క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్నారని సిబ్బంది తెలియజేయగా, జిల్లా కలెక్టర్ వారితో వీడియో కాల్ ద్వారా మాట్లాడి నిజనిర్ధారణ చేశారు. ప్రస్తుతం గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి పల్స్ పోలియో చుక్కలు వేస్తున్నట్లు వారు వివరించారు క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్లే ముందు తప్పనిసరిగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి హాజరు రిజిస్టర్‌లో సంతకం చేయాలని, అలాగే ఫీల్డ్ సందర్శనకు సంబంధించిన వివరాలను కూడా రిజిస్టర్‌లో నమోదు చేయాలని మెడికల్ ఆఫీసర్‌ను కలెక్టర్ ఆదేశించారు. అలాగే సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకుని అవసరమైన అన్ని వైద్య పరికరాలు, మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## డిఆర్ఓ. మాధురిని కలిసినవికలాంగుల హక్కుల సేవా సమితి జిల్లా అధ్యక్షులు ముల్లా మదర్ ఆలీ



**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**ప్రకాశం జిల్లాలో దివ్యాంగుల స్వయం సహాయక సంఘాల (డ్వాక్రా) గ్రూపులను దివ్యాంగుల హక్కుల చట్టం 2016 జి ఓ ఎం ఎస్ నెంబర్43 ప్రకారం 5% రిజర్వేషన్ ఏర్పాటు చేయాలని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి జిల్లా అధ్యక్షులు ముల్లా మదర్ వలి కోరారు. జిల్లా డిఆర్ఓ మాధురిను ఆయన కలిశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దివ్యాంగులకు పలు సంక్షేమ పథకాలు అందిస్తున్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ (వెలుగు) ద్వారా (డ్వాక్రా) దివ్యాంగుల స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసి వారికి జీవనోపాదులను అండిస్తుందన్నారు .ప్రకాశం జిల్లా లో మాత్రం (డ్వాక్రా) మహిళా స్వయం సహాయక సంఘాల గ్రూపులను నిత్యం ఏర్పాటు చేస్తూ దివ్యాంగుల స్వయం సహాయక సంఘాలను మాత్రం అసలు పట్టించుకోవడం లేదు దివ్యాంగుల హక్కుల చట్టం 2016 జి ఓ ఎం ఎస్ నెంబర్ 43 ప్రకారం 5% రిజర్వేషన్ ప్రభుత్వం కల్పించిన నేటికీ అధికారులు నూతన గ్రూపులను ఏర్పాటు చేయకుండా ఒకరి మీద ఒకరు చెప్పుకుంటున్నారనీ చెప్పారు .ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ లిపథకాలలో ఇది చాలా కీలకమైనది. తమరైన సంబంధిత అధికారులతో ఒక సమావేశం ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా దివ్యాంగుల స్వయం సహాయక సంఘాల గ్రూపులను ఏర్పాటు చేసి వారికి జీవనోపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మందుల కృష్ణ, సయ్యద్. సుభాని తదితరులు ఉన్నారు



No. 4976

FEE RECEIPT

2026-27

SRI SADHANA

JEE (Mains) / NEET / C.A. (Foundation) ACADEMY

MARKAPUR - 523 316. Prakasam Dist. A.P.

Date: 27/6/2[illegible]

Name

Section SR MPC (E.M)

Received Rs.

Words

Fees towards

Payer's Signature

Receiver



**క్రైమ్ కౌంటర్ న్యూస్....**ప్రియమైన మిత్రులకు,ఒక సంతోషకరమైన వార్త! మనం సహాయం చేయాలనుకున్న ఆ నిరుపేద విద్యార్థిని ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫీజును ఈరోజు విజయవంతంగా కళాశాలలో చెల్లించడం జరిగింది. ఈ శుభవార్తను మీ అందరితో పంచుకోవడం చాలా ఆనందంగా ఉంది.

ఆ పాప భవిష్యత్తు మరియు వ్యక్తిగత గోప్యతను గౌరవిస్తూ, నేను తన పేరు మరియు ఇతర వివరాలను ఇక్కడ బహిర్గతం చేయడం లేదు.

ఈ మంచి పనికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ మరోసారి నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఇలాగే ముందు ముందు కూడా అవసరంలో ఉన్న వారికి మనమంతా కలిసి చేతనైనంత సహాయం చేద్దాం.

## కస్టమర్ల నమ్మకం పొందటమే ముఖ్యం ! ఎంఎల్ ఏ ఇంటూరి



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** పట్టణంలో సూర్య బార్ అండ్ రెస్టారెంట్ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, మంగళవారం వేడుకలు నిర్వహించారు. రెస్టారెంట్ నిర్వాహకులు, పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు ఆహ్వానంతో ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా కేక్ కట్ చేశారు. పాతికేళ్లుగా నాణ్యత, శుభ్రతను పాటిస్తూ, సూర్య రెస్టారెంట్ అనేకమంది నమ్మకాన్నిపొందిందనిఆయన అన్నారు. ఇన్నిసంవత్సరాలపాటు ఒకే వ్యాపారాన్ని విజయవంతంగా నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. సిల్వర్ జూబ్లీ వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా, నిర్వాహకులు పిడికిటి వెంకటేశ్వర్లు, సిబ్బందికి ఆయన శుభాకాంక్షలనుతెలిపారు. అనంతరం ఆయన చేతుల మీదుగా రెస్టారెంట్ సిబ్బందికి కొత్త బట్టలు అందించారు. అనంతరం నిర్వాహకులు ఆయన నుఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి బాలసుబ్రమణ్యం, పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, నియోజకవర్గ బిజెపి అధ్యక్షుడు ఘట్టమనేని హరిబాబు, వేముల సుకుమార్, పలువురు టిడిపి నాయకులు, వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నారు.



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్:**స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎం. నరసింహామూర్తి పదవీ విరమణ మహోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా ఘనంగా జరిగింది. పాఠశాల ప్రథమ సహాయకులు (ఫస్ట్ అసిస్టెంట్) ఎం. రమణయ్య అధ్యక్షతన ఈ కార్యక్రమం అత్యంత ఆత్మీయ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కందుకూరు లి
మండలవిద్యాశాఖాధికారులు మాట్లాడుతూ నరసింహామూర్తిఒక ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా విద్యాశాఖలో ఎనలేని కీర్తి ప్రతిష్టలు గడించారని, ఆయన సేవలు ఎందరికో ఆదర్శప్రాయమని కొనియాడారు.

పాఠశాల స్టాఫ్ సెక్రటరీ చిత్తూరు వెంకటేశ్వరు మాట్లాడుతూ నరసింహామూర్తి హయాంలో పాఠశాలలో ఎన్నో వినూత్న కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయని, ఆయన నాయకత్వంలో పాఠశాల జిల్లాలోనే అగ్రగామిగా నిలిచి మంచి పేరు తెచ్చుకుందని గుర్తుచేసుకున్నారు.

అనంతరం పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుల యొక్క మృదు స్వభావం, ఎలాంటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా ఆయన ప్రదర్శించే 'టెన్షన్ మేనేజ్మెంట్' (ఒత్తిడి నిర్వహణ) ప్రతి ఒక్కరూ నేర్చుకోవాల్సిన అద్భుతమైన గుణాలని కొనియాడారు. తోటి సిబ్బందిని ఎల్లప్పుడూ సమన్వయపరుస్తూ, పాఠశాల ప్రగతికి ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా అందరూ శ్లాఘించారు.

ఈ ఘన సన్మాన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, గతంలో సార్‌తో కలిసి పనిచేసిన తోటి ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని, నరసింహామూర్తి దంపతులను దుశ్శాలువలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి, వారికి విశ్రాంతి జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలునుతెలియజేశారు.

## శేరిలింగంపల్లి గ్రంథాలయ భవన నిర్మాణానికి రూ.2.96 కోట్ల మంజూరు.. ..

**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 30:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ.2 కోట్ల 96 లక్షలు మంజూరు చేసిన సందర్భంగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ పి జి వి రాణి మంగళవారం ఎమ్మెల్యే గాంధీని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అరెకపూడి గాంధీ మాట్లాడుతూ, శేరిలింగంపల్లి ప్రజలకు అత్యాధునిక సౌకర్యాలతో కూడిన గ్రంథాలయ భవనాన్ని త్వరితగతిన నిర్మించి అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలని, విద్యార్థులు, యువత, పుస్తక ప్రియులకు అవి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఆధునిక అవసరాలకు అనుగుణంగా డిజిటల్ సౌకర్యాలతో కూడిన గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ సత్యనారాయణ, జుబౌణూ ాజు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు..

# ఐఐసీటీలో పరిశోధనలకు కొత్త ఊపు.



### నాలుగు అత్యాధునిక రీసెర్చ్ కేంద్రాల ప్రారంభం.. 200 మంది సామర్థ్యంతో హాస్టల్‌కు శంకుస్థాపన. శాస్త్రీయ ఆవిష్కరణలతోనే 'వికసిత్ భారత్' సాధ్యం: కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్.

**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 30:**:దేశంలో శాస్త్రీయ పరిశోధనలు, సాంకేతిక ఆవిష్కరణలకు మరింత ఊతమిచ్చేలా హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్--ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ)లో నాలుగు అత్యాధునిక పరిశోధన కేంద్రాలను కేంద్ర శాస్త్ర, సాంకేతికత, భూ విజ్ఞాన శాఖ సహాయమంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ మంగళవారం ప్రారంభించారు. అదే సమయంలో 200 మంది విద్యార్థులు ఉండగలిగే ఆధునిక హాస్టల్ భవన సముదాయానికి శంకుస్థాపన చేశారు.
ఫ్లోరో కెమికల్స్ కోసం అధునాతన ఆర్అండ్‌డీ కేంద్రం, వస్త్ర పరిశ్రమ వ్యర్థ జలాల శుద్ధి కేంద్రం, కంటిన్యూయస్ ప్రాసెసింగ్ టెక్నాలజీస్ ఫెసిలిటీ, సస్టెయినబుల్ ఇంజినీరింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించిన జితేంద్ర సింగ్.. శాస్త్రీయ పరిశోధనలే దేశ ఆర్థికాభివృద్ధికి, సాంకేతిక స్వావలంబనకు బలమైన పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు. జాతీయ అవసరాలకు అనుగుణంగా, పరిశ్రమలకు ఉపయోగపడే పరిశోధనలపై శాస్త్రవేత్తలు మరింత దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు.
పరిశోధన ఫలితాలను పరిశ్రమలకు చేరవేయడం, అంకుర సంస్థలకు ప్రోత్సాహం, మేధో హక్కుల పరిరక్షణ, సాంకేతిక బదిలీ వంటి అంశాల్లో ఐఐసీటీ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.
సీఎస్ఐఆర్--ఐఐసీటీ డైరెక్టర్ డాక్టర్ డి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. కొత్త పరిశోధనా సౌకర్యాలు సంస్థ పరిశోధనా సామర్థ్యాన్ని మరింత విస్తరిస్తాయని తెలిపారు. పరిశ్రమలు, వ్యవసాయం, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ రంగాలకు ఉపయోగపడే సాంకేతిక పరిజ్ఞానాల అభివృద్ధిలో సంస్థ కీలక పాత్ర పోషిస్తోందన్నారు.
కొత్తగా నిర్మించనున్న హాస్టల్ ద్వారా పరిశోధకులు, విద్యార్థులకు అత్యాధునిక వసతి సౌకర్యాలు కల్పించడంతో పాటు దేశవ్యాప్తంగా ప్రతిభావంతులైన యువ శాస్త్రవేత్తలను ఆకర్షించేందుకు ఇది దోహదపడుతుందని అధికారులు తెలిపారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండాలి: డా. ఏ. చంద్రశేఖర్

### బూత్ స్థాయి ప్రతినిధుల అవగాహన సదస్సులో పాల్గొని గుర్తింపు కార్డులు పంపిణీ చేసిన మాజీ మంత్రి

**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 30:** న్యాల్కల్ మండలంలో మంగళవారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాజీ మంత్రి, జహీరాబాద్ ఇన్‌చార్జ్ డా. ఏ. చంద్రశేఖర్ ప్రత్యేక సమగ్ర సవరణ ఓటర్ల జాబితాపై నిర్వహించిన బూత్ స్థాయి ప్రతినిధుల అవగాహన సదస్సులో పాల్గొని వారికి గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటు హక్కు భారత రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని పేర్కొన్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలో ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరు జాబితాలో తన పేరు నమోదు అయ్యిందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. ఎవరైనా అక్రమంగా ఓట్లను తొలగించడం, నకిలీ ఓట్లను చేర్చడం లేదా ఓటు చోరీకి పాల్పడే ప్రయత్నాలు చేస్తే వెంటనే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ద్వారా కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, పేర్ల సవరణలు, మరణించిన లేదా అర్హత కోల్పోయిన వారి పేర్ల తొలగింపు వంటి అంశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటరు అప్రమత్తంగా ఉండి తన ఓటు హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. అలాగే బూత్ స్థాయి ప్రతినిధులు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు గ్రామాలు, వార్డుల వారీగా ప్రజలకు అవగాహన కల్పించి, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ సమన్వయకర్త మహమ్మద్ గౌస్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ సిద్ధిలింగయ్య స్వామి, కాంగ్రెస్ నాయకుడు ఉజ్వల్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు తిరుపతి రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యుడు చంద్రప్ప, న్యాల్కల్ మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ స్థాయి ప్రతినిధులు పాల్గొన్నారు.



# తెలంగాణ-కర్ణాటక సరిహద్దులో చెత్త వివాదం.. వాహనాలను అడ్డుకున్న మల్గి గ్రామస్థులు

### - బీదర్ నుంచి వచ్చే చెత్తతో కాలుష్యం పెరుగుతోందని ఆందోళన.. శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులకు విజ్ఞప్తి



**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 30:** :తెలంగాణ--కర్ణాటక సరిహద్దులో చెత్త పారవేత వ్యవహారం ఉద్రిక్తతకు దారితీసింది. న్యాల్కల్ మండలం మల్గి గ్రామ సమీపంలో కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ నుంచి వచ్చిన చెత్త వాహనాలను గ్రామస్థులు అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. బీదర్ మున్సిపల్ పరిధి నుంచి తరలిస్తున్న చెత్తను తెలంగాణ సరిహద్దుకు ఆనుకుని ఉన్న ప్రాంతంలో పారబోస్తున్నారని గ్రామస్థులు ఆరోపించారు. దీంతో దుర్వాసన, కాలుష్యం పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. చెత్తకు నిప్పంటించడం వల్ల విషపూరిత పొగ గ్రామాలపై వ్యాపించి ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ, చెత్త వాహనాలను అడ్డుకున్న సమయంలో తమతో దురుసుగా ప్రవర్తించారని ఆరోపించారు. ఇకపై తెలంగాణ సరిహద్దులో చెత్త పారబోయడాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. ఘటనతో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రెండు రాష్ట్రాల అధికారులు వెంటనే జోక్యం చేసుకుని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని చెత్త పారవేతను నిలిపివేయాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.

# సీఎంపై కేటీఆర్ విమర్శలు

**జూన్ 30 (నమస్తే హైదరాబాద్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టార్గెట్‌గా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి విమర్శలు గుప్పించారు. ఈరోజు(మంగళవారం) హైదరాబాద్ శిల్పకళా వేదికలో సీఎం రేవంత్ రైతు భరోసా నిధులను విడుదల చేయనున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వంపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మాజీ మంత్రి విరుచుకుపడ్డారు. 30 నెలల పాలలో రూ.30 వేల కోట్ల రైతుభరోసా నిధులను ఎగ్గొటారని, పైగా సభల పేరుతో నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. ఏకంగా నాలుగు సార్లు రైతు భరోసా నిధులను ఎగ్గొట్టారని ఆరోపించారు. మీ 30 నెలల ముదనష్టపు పాలనలో దాదాపు రూ.30 వేల కోట్ల రైతుభరోసా ఎగ్గొట్టడమే కాకుండా మళ్లీ సభల పేరిట నాటకాలు ఆడటానికి ఏమాత్రం సిగ్గనిపిస్తలేదా? గత రెండున్నరేళ్లలో ఎగ్గొట్టిందే ఎక్కువ అని 70 లక్షల మంది రైతులు శాపనార్థాలు పెడుతుంటే.. ఆశీర్వాద సభల పేరిట డ్రామాలా? కేవలం ఒక్క బటన్ నొక్కి వేయాల్సిన రైతుభరోసాకు కూడా బహిరంగ సభ పెట్టే.. నీ పీఆర్ స్టంట్లు చూసి రైతులు అసహ్యించుకుంటున్నారు. ఒకటి కాదు రెండు కాదు..



# ఉన్నత లక్ష్యాలతో చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి

**అన్ అకాడమీ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి**
**ప్రతి 15 రోజులకు మాక్ టెస్టులతో విద్యార్థుల ప్రతిభను మెరుగుపరచాలి**
**విషయ అవగాహనపై పట్టు సాధించాలి**
**గణితానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలి**
**ప్రతి రోజూ రెండు గంటలు అదనంగా చదివే అలవాటు చేసుకోవాలి**
**పరిశుభ్రమైన వాతావరణం, నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందించాలి**
**విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలి**
**కేజీబీవీ దేవరుప్పులలో విద్యా, వసతి సదుపాయాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**
**విద్యార్థులు చిన్న చిన్న కాన్సెప్ట్ లను పూర్తిగా అర్థం చేసుకుంటూ, క్రమశిక్షణతో చదివితేనే ఉన్నత చదువులు, పోటీ పరీక్షల్లో విజయం సాధించగలరని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు.**








**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 30:**దేవరుప్పుల మండల పరిధిలో మంగళవారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కేజీబీవీని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా సందర్శించి, పాఠశాలలోని విద్యా బోధన, వసతి, ఆహార నాణ్యత, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలను సమగ్రంగా పరిశీలించారు.

ముందుగా పాఠశాల వంటశాలను తనిఖీ చేసిన కలెక్టర్ తాగునీటి ఆర్ఓ ప్లాంట్ పనితీరు, వంట చేసే విధానం, ఆహార పదార్థాల నాణ్యత, స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన బియ్యం, పప్పులు, కూరగాయలు, అరటిపండ్లు, తదితర సరకులను పరిశీలించారు.

గ్యాస్ సరఫరాలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రతిరోజూ నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు.

అలాగే వాష్ ఏరియాను పరిశీలించి, పరిశుభ్రతను నిరంతరం పాటించాలని, చెడిపోయిన ట్యాప్ లను మరమ్మతు చేయించాలని సూచించారు.

అదే విధంగా 6వ, 8వ, 9వ తరగతుల గదులను సందర్శించి, విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. అభ్యసన సామర్థ్యాల పరీక్షలో భాగంగా పాఠ్యాంశాలను విద్యార్థులతో చదివించి, వారి అవగాహన నైపుణ్యాలను పరీక్షించి, స్వయంగా కలెక్టర్ విద్యార్థులకు బోధన చేశారు.

బోధించిన అంశాలను విద్యార్థులు ఎంతవరకు అర్థం చేసుకున్నారో తెలుసుకొని, ఉపాధ్యాయులకు తగిన సూచనలు చేశారు.

ఈ నేపథ్యంలో పదవ తరగతిలో అన్ అకాడమీ ఉచిత డిజిటల్ తరగతులను కలెక్టర్ ప్రారంభించి, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

తరగతి గదిలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని అన్ అకాడమీ ద్వారా మరింత సులభంగా, రేఖా చిత్రాల ద్వారా అర్థం చేసుకోవచ్చని తెలిపారు.

ఉన్నత విద్యతో పాటు పోటీ పరీక్షలకు సిద్ధం కావడంలో ఈ తరగతులు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు.

ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ.మీలో చాలా మంది తల్లిదండ్రులు పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందినవారు. వారు మీపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. వారి ఆశయాలను నెరవేర్చేలా కష్టపడి చదవాలి. ముందుగా నేర్చుకోవాలనే సంకల్పం, ఆసక్తి మీలో ఉండాలి. ప్రతిరోజూ కనీసం రెండు గంటలు అదనంగా చదివే అలవాటు చేసుకోవాలి. ప్రాక్టీస్ పేపర్లు తప్పనిసరిగా రాయాలి. ప్రతి కాన్సెప్ట్‌ను పూర్తిగా అర్థం చేసుకుంటూ ముందుకు సాగాలి" అని సూచించారు.



గణిత శాస్త్రానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ పేర్కొన్నారు. జీవితంలోని ప్రతి రంగంలో గణితం అవసరం అని, అందువల్ల మొదటి ప్రాధాన్యత మ్యాథ్స్‌కు, రెండో ప్రాధాన్యత సైన్స్, సోషల్ సబ్జెక్టులకు ఇవ్వాలని, ప్రతి రోజు ఫాస్ట్ మ్యాథ్స్ పుస్తకంలోని ఒక అధ్యాయాన్ని మెళకువలతో నేర్చుకోవాలని, వేగవంతమైన లెక్కలు నేర్చుకోవడం పోటీ పరీక్షల్లో ఎంతో ఉపయోగపడుతుంది అని వివరించారు.



విద్యార్థుల విద్యా ప్రగతిని నిరంతరం పర్యవేక్షించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యా పాఠ్య ప్రణాళిక ప్రకారం బోధన జరగాలని, ప్రతి పాఠానికి ముందుగానే సిద్ధమై తరగతులకు హాజరు కావాలని సూచించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి మాక్ టెస్టులు నిర్వహించి, విద్యార్థుల పురోగతిని అంచనా వేయాలని తెలిపారు.

విద్యార్థులు తరగతులను శ్రద్ధగా వినాలని, క్యాంపస్ లోనే ఉండి చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే కంప్లైంట్ బాక్స్‌లో రాయాలని, ప్రతి సమస్యను పరిష్కరించే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

జిల్లాలోని అన్ని కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఒక నెలలో ప్రత్యేక పరీక్ష నిర్వహిస్తామని, అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లను బహుమతిగా అందజేస్తామని కలెక్టర్ ప్రకటించారు.

అనంతరం పాఠశాల ఆవరణను పరిశీలించిన కలెక్టర్ బ్యాడ్మింటన్ కోర్టు, టేబుల్ టెన్నిస్ సౌకర్యాలను ఏర్పాటు చేయాలని, పాఠశాల పరిసరాల్లో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి, పరిశుభ్ర వాతావరణం కల్పించాలని ఎంపీఓకు సూచించారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత కల్పించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఈ పరిశీలనలో విద్యా శాఖ ఏడీ శ్రీనివాస్, తహసీల్దార్ అహ్మద్, ఇతర సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సెక్యూరిటీ తగ్గించడం ప్రభుత్వ కుట్ర...

## మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మైస.ఉపేందర్ మాదిగ.



**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 30:** తెలంగాణ ముఖ్యమంత్రి మరియు హోం మంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాజీ ఐపిఎస్ అధికారి, దళితుడైన డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ (అడిషనల్ డిజిపి రిటైర్డ్) గారి సెక్యూరిటీ తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సరికాదని,ఆ నిర్ణయాన్ని తక్షణమే విరమించుకోవాలని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి డిమాండ్ చేస్తుంది.బుధవారం సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల నాలుగు రోజుల క్రితం చట్ట విరుద్ధంగా, ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా, నోటీసులు ఇవ్వకుండా, ఎలాంటి స్పష్టమైన కారణాలు చూపకుండా పోలీసు అధికారులు డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫోన్ చేసి తన సెక్యూరిటీని తొలగిస్తున్నాం, బుల్లెట్ ప్రూఫ్ వాహనం తిరిగి ఇవ్వాల్సిందిగా ఆదేశాలు ఇవ్వడం ప్రభుత్వ కుట్ర అని మైస.ఉపేందర్ మాదిగ అన్నారు.ప్రస్తుతం డా. ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హోదాలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతున్నందుకే తమ ప్రభుత్వం ఇలాంటి దిగజారుడు చర్యకు పాల్పడుతుందని తెలిపారు.డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ 1995 లో ఐపిఎస్ అధికారిగా ఉద్యోగం సాధించి, 26 సంవత్సరాల పాటు సుదీర్ఘ కాలం, మన దేశ రక్షణ కోసం ప్రాణ త్యాగానికి సిద్ధమై తెగించి పని చేశారు.ఆయన పని చేసిన కాలంలో దేశానికి మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలకు ఎదురైనా ఎన్నో సవాళ్లను ఎదుర్కోవడానికి చాకచక్యంగా, వినూత్నమైన రీతిలో నియంత్రిస్తూ, తనదైన పద్దతిలో పని చేయడం జరిగిందన్నారు.ఈ క్రమంలో చట్ట వ్యతిరేక శక్తులు డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారిని టార్గెట్ చేసుకొని, పలుమార్లు అతనిపై హత్యాయత్నాలు జరిపిన విషయం ప్రభుత్వానికి తెలుసని, అయిన డా.ప్రవీణ్ కుమార్ సెక్యూరిటీ తగ్గించడం దళితులను రాజకీయంగా అనగదొక్కడానికి జరుగుతున్న కుట్రగా భావిస్తున్నామని,డా,ఆర్, ఎస్ ప్రవీణ్ కుమార్ కు ఏమి జరిగినా ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిగలు అగ్గిపుట్టిస్తారని హెచ్చరించారు.

## ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్స్యూ రివిజన్ (ఎస్ ఐ ఆర్)లో పాల్గొన్న బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వంత్ కుమార్.



**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 30:**: వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలో జరుగుతున్న ఓటరు జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమంలో భాగంగా, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వంత్ కుమార్ మంగళవారం బి ఎల్ ఓ రాధిక తో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా కొత్త ఓటర్ల నుండి ఫారం-6 స్వీకరించి, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియను వేగవంతం చేయాలని బి ఎల్ ఓ కి సూచించారు. అనంతరం అశ్వంత్ కుమార్ మాట్లాడుతూ, 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధం. అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించే బాధ్యత మనందరిపై ఉంది. ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి అని పిలుపునిచ్చారు. అడ్రస్ మార్పు, కరెక్షన్ల కోసం ప్రజలు ఫారం-6, 7, 8 లను తమకు అందజేయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సిద్ధులు, శ్రీనివాస్, సాగర్, నరేందర్ ప్రసాద్, రమణ, భాష మరియు బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో అవమానానికి గురైన సీఎంసీ పారిశుద్ధ్య కార్మికురాలికి రాంకీ సంస్థ సంఘీభావం.

**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 30:** ప్రజా ఆరోగ్యం, నగర పరిశుభ్రత పరిరక్షణలో భాగంగా విధులు నిర్వహిస్తున్న సీఎంసీ పారిశుద్ధ్య కార్మికురాలు రోడ్డుపై చెత్త వేయవద్దని ఓ మహిళకు సూచించిన సందర్భంగా అనవసర వాగ్వాదానికి గురై అవమానానికి లోనైన ఘటనపై రాంకీ హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ మునిసిపల్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, కూకట్‌పల్లి జోన్ బృందం స్పందించింది. బాధిత పారిశుద్ధ్య కార్మికురాలికి సంఘీభావం తెలియజేస్తూ, ఆమె ప్రజా సేవలను అభినందించి శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు మనోధైర్యాన్ని నింపుతూ, విధి నిర్వహణలో ఎల్లప్పుడూ తమ పూర్తి మద్దతు ఉంటుందని రాంకీ ప్రతినిధులు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా రాంకీ ప్రతినిధులు మాట్లాడుతూ, నగర పరిశుభ్రత కోసం అంకితభావంతో సేవలందిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజా ప్రయోజనం కోసం విధులు నిర్వర్తిస్తున్న పారిశుద్ధ్య సిబ్బందిపై అనుచితంగా ప్రవర్తించడం సమంజసం కాదని తెలిపారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ రోడ్లపై చెత్త వేయకుండా, నిర్ణీత చెత్త సేకరణ వ్యవస్థను వినియోగిస్తూ పారిశుద్ధ్య సిబ్బందికి సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలను ప్రతి ఒక్కరూ గౌరవించి, స్వచ్ఛమైన నగర నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



# సినిమా



## సావిత్రిగారిని అలా చూసి ఏడ్చేశా.. టాలీవుడ్ నటి కామెంట్స్..

ప్రముఖ నటి రూపాదేవి “రుతురాగాలు” సహా అనేక చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు సుపరిచితులు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె మహానటి సావిత్రి జీవితం, ఆమె చివరి రోజులు, వ్యక్తిత్వం గురించి తన ప్రత్యక్ష అనుభవాలను పంచుకున్నారు. సినీ పరిశ్రమలో చాలా మంది నటీనటులు, ముఖ్యంగా గొప్ప స్థాయికి ఎదిగిన వారు, చివరి రోజుల్లో దీనమైన స్థితిలో, తినడానికి తిండి లేక, ఉండటానికి ఇల్లు లేక కన్నుమూసిన విషాదాలను చూశామని రూపాదేవి ప్రస్తావించారు. అటువంటి వారిలో సావిత్రిగారిని దగ్గరగా చూసిన అనుభవాన్ని ఆమె వివరించారు. రూపాదేవి తన కెరీర్ ప్రారంభ దశలో, బాలయ్య సినిమా సెట్‌లో సావిత్రి గారితో ఒకే ఒక సీన్‌లో నటించే అవకాశం లభించిందని తెలిపారు. ఆ రోజుల్లో సావిత్రి గారు ఒక పుస్తకం లాంటి వారని, సినీ పరిశ్రమలో ఆమె ఒక అధ్యాయంలా పూజింపబడేవారని రూపాదేవి గుర్తుచేసుకున్నారు. ఆ సినిమా సమయానికి కూడా సావిత్రి గారి ఆరోగ్యం అంతగా బాగాలేదని ఆమె తెలిపారు. తదనంతరం, రూపాదేవి నటించిన “ఉరుత్తల రాగం” విడుదలై తమిళంలో బాగా పేరు తెచ్చుకుంటున్న సమయంలో, సావిత్రి గారు తీవ్ర అనారోగ్యం పాలై, పూర్తిగా మంచాన పడ్డారని రూపాదేవి చెప్పారు.ఒకరోజు సావిత్రి గారిని చూడటానికి వెళ్లినప్పుడు ఎదురైన అనుభవాన్ని రూపాదేవి వివరించారు. సావిత్రి గారు మంచంపై “10, 12 ఏళ్ల చిన్న పాప” లాగా, పూర్తిగా కుంచించుకుపోయి, ఏమీ తెలియని స్థితిలో ఉన్నారని ఆమె తెలిపారు. ఆ దృశ్యాన్ని చూసి తనకు కన్నీళ్లు ఆగలేదని రూపాదేవి చెప్పారు. ఆ సమయంలో జెమిని గణేశన్ గారు సావిత్రి గారిని దగ్గరుండి చూసుకుంటున్నారని, తమిళంలో “పారుమా, పారుమా, యార్ వందిరికా పారు ఒరుత్తల రాగం రూపా వందిరికు ఉన్న పక్కరదక్” (చూడు, చూడు, ఎవరు వచ్చారో చూడు, రుతురాగాలు రూప నిన్ను చూడటానికి వచ్చింది) అని సావిత్రికి చెప్పడానికి ప్రయత్నించారని రూపాదేవి వివరించారు. సావిత్రి కళ్ళు మూసుకుని ఉన్నారని, ఆమె పూర్తిగా స్పృహలో లేరని ఆమె స్పష్టం చేశారు. ఆ రోజు తానెంతో డిప్రెషన్‌కు గురయ్యానని, ఆ తర్వాత ఒకటి, రెండు నెలల్లోనే సావిత్రి గారు కన్నుమూశారని రూపాదేవి గుర్తుచేసుకున్నారు. డయాబెటిస్ కారణంగానే ఆమె ఆరోగ్యం అంతగా క్షీణించిందని, అప్పట్లో ఈ వ్యాధిపై అవగాహన తక్కువని ఆమె అన్నారు.

సావిత్రి చివరి రోజుల్లో జెమిని గణేశన్ గారు ఆమెను చూసుకోలేదని కొందరు చెబుతారని, కానీ తాను మాత్రం ఆయన ఆమెను చూసుకున్నారని స్వయంగా చూశానని రూపాదేవి చెప్పారు. ఆయన మంచి సెన్సెస్ లోనే ఉన్నారని, తనను లోపలికి తీసుకెళ్లి సావిత్రికి పరిచయం చేశారని తెలిపారు. సావిత్రి గారు మహానటి సినిమాలో చూపించిన విధంగానే ఒక మధ్యస్థాయి స్వతంత్ర గృహంలోనే ఉన్నారని, అది మరీ పెద్ద ఇల్లు కాదని రూపాదేవి పేర్కొన్నారు. ఆమె కన్నుమూయడానికి ఒకటిన్నర, రెండు నెలల ముందు తాను చూసినప్పుడు జెమిని గణేశన్ గారే అక్కడ ఉన్నారని ఆమె తెలిపారు. వ్యక్తిగతంగా కూడా సావిత్రి గారు చాలా గొప్పవారని రూపాదేవి ప్రశంసించారు. ఆమె తన హోదాను, దర్పాన్ని ఎప్పుడూ ప్రదర్శించలేదని, సెట్‌లో కొత్త నటీనటులతో కూడా సులభంగా కలిసిపోయేవారని తెలిపారు. ఆమె అహంకారం లేకుండా, ఎటువంటి ఆడంబరాలు లేకుండా, సహజంగా ఉండేవారని, అతిగా మాట్లాడకుండా చాలా బ్యాలెన్స్‌డ్‌గా వ్యవహరించేవారని రూపాదేవి వివరించారు.



## వైట్ షుగర్ వర్సెస్ బ్రౌన్ షుగర్.. ఆరోగ్యానికి ఏది మంచిదో తెలుసా?

తయారీ విధానం... తెల్ల చక్కెర బ్రౌన్ షుగర్ రెండూ చెరకు రసం నుండే తయారవుతాయి. తెల్ల చక్కెరను తయారు చేసే ప్రక్రియలో దానిలోని ‘మొలాసిస్’ అనే జిగట ద్రవాన్ని పూర్తిగా తొలగించి శుద్ధి చేస్తారు. అయితే, బ్రౌన్ షుగర్‌లో ఈ మొలాసిస్‌ను అలాగే ఉంచుతారు లేదా తెల్ల చక్కెరలో మొలాసిస్‌ను కలిపి తయారు చేస్తారు. ఈ మొలాసిస్ కారణంగానే బ్రౌన్ షుగర్‌కు ఆ గోధుమ రంగు బెల్లం వంటి ప్రత్యేకమైన రుచి వస్తుంది.

పోషక విలువలు... పోషక పరంగా చూస్తే, ఈ రెండింటి మధ్య మీరు ఊహించినంత పెద్ద తేడా ఏమీ లేదు. బ్రౌన్ షుగర్‌లో మొలాసిస్ ఉండటం వల్ల అందులో స్వల్ప మొత్తంలో కాల్షియం, పొటాషియం ఐరన్ వంటి ఖనిజాలు ఉంటాయి. అయితే, ఇవి ఎంత తక్కువ మొత్తంలో ఉంటాయంటే, వీటి వల్ల శరీరానికి ప్రత్యేకమైన ఆరోగ్య ప్రయోజనాలేవీ కలగవు. కేలరీల విషయానికి వస్తే.. ఒక టేబుల్ స్పూన్ తెల్ల చక్కెరలో 16 కేలరీలు ఉంటే, బ్రౌన్ షుగర్‌లో 15 కేలరీలు ఉంటాయి. అంటే బరువు తగ్గాలనుకునే వారికి ఈ రెండింటి మధ్య పెద్దగా తేడా ఉండదు.

ఆరోగ్య ప్రభావం... బ్రౌన్ షుగర్ మధుమేహ బాధితులకు సురక్షితం అనేది ఒక పెద్ద అపోహ మాత్రమే. వాస్తవానికి, తెల్ల చక్కెర బ్రౌన్ షుగర్ రెండూ రక్తంలోని చక్కెర స్థాయిలను ఒకే విధంగా పెంచుతాయి. మధుమేహం ఉన్నవారు లేదా స్థూలకాయంతో బాధపడేవారు చక్కెర ఏదైనప్పటికీ దానిని మితంగా తీసుకోవడం లేదా పూర్తిగా దూరంగా ఉండటమే శ్రేయస్కరం. బేకింగ్‌లో విభిన్నమైన రుచి కోసం బ్రౌన్ షుగర్‌ను ఎంచుకోవచ్చు కానీ, కేవలం ఆరోగ్య దృక్కోణం నుండి అది తెల్ల చక్కెర కంటే గొప్పదేమీ కాదు. రంగు మారినంత మాత్రాన చక్కెరలోని తీపి లేదా దాని వల్ల కలిగే అనారోగ్య ముప్పు



మారదు. ఆరోగ్యకరమైన జీవితానికి రంగుతో సంబంధం లేకుండా చక్కెర వినియోగాన్ని తగ్గించడమే ఏకైక మార్గం.

గమనిక: ఈ సమాచారం పోషకాహార నిపుణుల విశ్లేషణలు ఆరోగ్య నివేదికల ఆధారంగా రూపొందించబడింది. ఇది కేవలం అవగాహన కోసం మాత్రమే. మధుమేహం లేదా ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు తమ డైట్ విషయంలో డాక్టర్ లేదా డైటీషియన్ సలహాలను పాటించడం అత్యవసరం.

## ఈ పండ్లు ఆరోగ్యానికి ఒక సూపర్‌ఫుడ్!



ప్రకృతి మనకు ప్రసాదించిన ఎన్నో అద్భుతమైన పండ్లలో లసోరా ఒకటి. దీనిని తెలుగులో నక్కెర లేదా విరిగి పండు అని పిలుస్తారు. దీని శాస్త్రీయ నామం కార్డియా మైక్సా . పైన చూడటానికి చిన్నవిగా, లోపల జిగురుగా ఉండే ఈ పండ్లు సాధారణంగా వేసవి కాలంలో లభిస్తాయి. ఈ చిన్న పండులో దాగున్న ఆరోగ్య రహస్యాలు తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. నక్కెర పండులో కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్లు, ఫైబర్, కాల్షియం, ఫాస్ఫరస్, ఐరన్ వంటి ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. దీనిలోని ఔషధ గుణాలు బాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్ల నుండి శరీరాన్ని కాపాడతాయి.

ఆరోగ్య ప్రయోజనాలు:శ్వాసకోస వ్యాధుల నివారణ: ఉబ్బసం దీర్ఘకాలిక దగ్గు మరియు జలుబుతో బాధపడేవారికి ఈ పండు మేలు చేస్తుంది. ఇది ఊపిరితిత్తులలోని శ్లేష్మాన్ని తొలగించి, శ్వాస తీసుకోవడం సులభతరం చేస్తుంది.

కీళ్ల నొప్పులు, వాపులు: వృద్ధాప్యంలో వచ్చే కీళ్ల నొప్పులు తగ్గించడానికి నక్కెర పండును ఆయుర్వేదంలో వాడతారు. ఇది ఎముకల బలాన్ని పెంచడంలో కూడా తోడ్పడుతుంది. కాలేయ రక్షణ: ఈ పండును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కాలేయం పనితీరు మెరుగుపడుతుంది. శరీరంలోని టాక్సిన్లను బయటకు పంపడానికి సహాయపడుతుంది. జీర్ణక్రియ మెరుగుదల: దీనిలోని జిగురు పదార్థం మరియు ఫైబర్ మలబద్ధకాన్ని నివారిస్తాయి. కడుపులో మంట, ఎసిడిటీ వంటి సమస్యలకు ఇది మంచి పరిష్కారం. చర్మ వ్యాధులు: చర్మంపై వచ్చే అలర్జీలు, దురదలను తగ్గించడానికి ఈ పండు లోపలి గుజ్జును ఉపయోగిస్తారు. నక్కెర పండును పచ్చడి రూపంలో లేదా ఎండబెట్టి వడియాలుగా కూడా చేసుకుంటారు. సీజనల్‌గా దొరికే ఇలాంటి దేశీ పండ్లను తినడం వల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. కాబట్టి, మీకు ఎక్కడైనా ఈ నక్కెర చెట్టు కనిపిస్తే, ఆ పండ్లను సేకరించి మీ ఆహారంలో భాగం చేసుకోండి.

## కాకరకాయ గింజలు చెత్త కావు, ఆరోగ్య ఖజానా.

కాకరకాయ అనగానే చాలా మందికి ముందుగా గుర్తొచ్చేది చేదు. దాని రుచి కారణంగానే పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా చాలా మంది దీనిని తినడానికి ఏమాత్రం ఇష్టపడరు. కానీ ఆరోగ్య నిపుణులు, వైద్యుల దృష్టిలో మాత్రం కాకరకాయను ఒక సర్వరోగ నివారిణి. మధుమేహాన్ని(ఞఖుఎవ్వం) అదుపులో ఉంచడం నుండి జీర్ణక్రియను మెరుగుపరచడం వరకు అనేక రకాల ఆరోగ్య సమస్యలకు కాకరకాయ ఒక అద్భుతమైన ఔషధంలా పనిచేస్తుంది.చాలా మంది గృహిణులు వంటగదిలో కాకరకాయను ముక్కలుగా కోసేటప్పుడు, దానిలోని గింజలను పనికిరాని చెత్తగా భావించి డస్ట్‌బిన్‌లో పారేస్తుంటారు. గింజలు తినడం ఆరోగ్యానికి మంచిది కాదని కొందరు అంటుంటే, మరికొందరు అవి కడుపునొప్పికి కారణమవుతాయని భయపడుతుంటారు. అయితే ఇందులో ఏది నిజం? మనం కాకరకాయ గింజలను తినవచ్చా? నిపుణులు ఈ విషయంపై ఏమంటున్నారో ఇక్కడ వివరంగా తెలుసుకుందాం.ఏ గింజలు తినాలి? ఏవి తినకూడదు? మనం గుర్తుంచుకోవాల్సిన ముఖ్యమైన విషయం ఏమిటంటే.. కాకరకాయ గింజలన్నీ ఒకేలా ఉండవు. మనం ఎంచుకునే కాకరకాయ రకం, దాని పక్వత (పండిన విధానం) బట్టి గింజల ప్రభావం ఉంటుంది. కాకరకాయ తాజాగా, లేతగా (పచ్చగా) ఉన్నప్పుడు దాని లోపల ఉండే గింజలు తెల్లగా మెత్తగా ఉంటాయి. ఇలాంటి లేత గింజలను కూరలో లేదా పులుసులో కలిపి ఉడికించుకుని తినడం వల్ల ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావు. పైగా ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. కానీ, కాకరకాయ బాగా పండిపోయి, లోపలి గింజలు ఎర్రగా మారి, గట్టిపడినట్లయితే వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ తినకూడదు. ఈ గట్టి గింజలు త్వరగా జీర్ణం కావు. ఇవి జీర్ణవ్యవస్థపై భారం పడేలా చేస్తాయి. కొంతమందిలో తీవ్రమైన కడుపు నొప్పి, ఉబ్బరం లేదా ఇతర జీర్ణకోశ సమస్యలకు దారితీస్తాయి. కాబట్టి పండిన గింజలను పారేయడమే ఉత్తమం.

కాకరకాయ గింజల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు: సాధ్యమైనంత వరకు మెత్తటి, లేత గింజలను ఎంచుకుని కూరతో పాటు తినడం వల్ల శరీరానికి అనేక పోషకాలు అందుతాయి.పీచుపదార్థం : కాకరకాయ గింజలలో ఫైబర్ (పీచుపదార్థం) అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను సులభతరం చేయడమే కాకుండా, మలబద్ధకం సమస్యను నివారిస్తుంది.బరువు నియంత్రణ: ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల కొద్దిగా తిన్నా కడుపు నిండిన అనుభూతి కలుగుతుంది. దీంతో అతిగా తినడాన్ని నివారించి బరువు తగ్గాలనుకునే వారికి ఇది బాగా సహాయపడుతుంది. రోగనిరోధక శక్తి: ఈ గింజలు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి, రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయి. మధుమేహ నియంత్రణ: కాకరకాయ మాదిరిగానే దీని గింజలలో కూడా రక్తంలో చక్కెర స్థాయిలను అదుపు చేసే కొన్ని అద్భుతమైన సమ్మేళనాలు ఉన్నాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. శరీరంలో వాపులను తగ్గించడంలో కూడా ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. ఎవరు జాగ్రత్తగా ఉండాలి? కాకరకాయ గింజలు ఆరోగ్యకరమైనవే అయినప్పటికీ, అందరికీ ఇవి సరిపడవు. చిన్న పిల్లలు గర్భిణీలకు జీర్ణవ్యవస్థ చాలా సున్నితంగా ఉంటుంది. కాబట్టి వీరు కాకరకాయ గింజలను అధిక పరిమాణంలో తీసుకోకపోవడమే మంచిది. లేదంటే గ్యాస్ట్రిక్ లేదా ఉదర సంబంధిత సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. అలాగే, ముందుగానే అజీర్ణం, విరేచనాలు, లేదా ఇతర కడుపు సమస్యలతో బాధపడుతున్న వారు పండిన లేదా గట్టి విత్తనాలను పొరపాటున కూడా తినకూడదు. కాకరకాయ



అలెర్జీ ఉన్నవారు లేదా మొదటిసారి తింటున్న వారు మితంగా తీసుకోవాలి. ఏదైనా వికారం లేదా కడుపులో నొప్పి అనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం.

గమనిక: ఈ వార్తలో అందించిన సమాచారం కేవలం సాధారణ అవగాహన కోసం మాత్రమే. ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న నివేదికలు సాధారణ ఆరోగ్య సూచనల ఆధారంగా ఇది రూపొందించబడింది. ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉన్నవారు, ఆహారపు అలవాట్లలో కొత్త మార్పులు చేసుకునే ముందు తప్పనిసరిగా మీ వ్యక్తిగత వైద్యుడిని లేదా పోషకాహార నిపుణులను సంప్రదించాలి.



Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:1-94 nekunampuram,pokur,Prakasam,andhrapradesh 523113Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2843. Ph:9849707349 . email:kvp6858@gmail.com.



PRGI : APTEL/25/A2844

# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 208 క్రిష్ణా మంగళవారం 30- 06 - 2026 పేజీలు : 4 వెల. 2







# బాలికల భద్రతే లక్ష్యం..

## సత్తెనపల్లిలో అవగాహన కార్యక్రమం





ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు, సత్తెనపల్లి న్యాయ సేవాధికార మండలి కమిటీ చైర్మన్,మరియు సీనియర్ సివిల్ జడ్జి వి.విజయ్ కుమార్ రెడ్డి గారి సూచనలతో సత్తెనపల్లి పట్టణంలోని బీసీ బాలికల వసతి గృహంలో మంగళవారం ఉదయం 'గుడ్ టచ్ –బ్యాడ్ టచ్'అనే అంశంపై న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్యానెల్ అడ్వకేట్ దివ్వెల శ్రీనివాసరావు మాట్లాడుతూ, నేటి పరిస్థితుల్లో బాలికలు తమ భద్రతపై పూర్తి అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమని అన్నారు. మంచి స్పర్శ, చెడు స్పర్శ మధ్య తేడాను గుర్తించడం ద్వారా ప్రేమ పేరుతో లేదా ఇతర రూపాల్లో జరిగే మోసాలు, వేధింపుల నుంచి తమను తాము రక్షించుకునే అవకాశం ఉంటుందని వివరించారు.ఇటీవల బాలికల హాస్టళ్ల లో జరిగిన కొన్ని సంఘటనలను ఉదాహరణగా ప్రస్తావిస్తూ, అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని విద్యార్థినులకు వివరించారు.పారా లీగల్ వాలంటీర్ అట్లూరి జ్యోతి మాట్లాడుతూ, ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా లేదా వేధింపులకు గురైనా వెంటనే 1098 చైల్డ్ హెల్ప్ లైను టోల్ ఫ్రీ నెంబర్ కి సమాచారం ఇవ్వాలని సూచించారు. బాధితుల వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతారని, భయపడకుండా ఫిర్యాదు చేయాలని విద్యార్థినులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో బీసీ బాలికల వసతి గృహం ఇన్చార్జి వార్డెన్ సంగీత, విద్యార్థినీలు పారా లీగల్ వాలంటీర్లు షేక్ సుభాని, అట్లూరి జ్యోతి తదితరుల పాల్గొన్నారు.

# మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం..

## యువతికి సహాయం చేసిన ఎస్సై దుర్గారెడ్డి



**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 30:** కంగ్టి బస్టాండ్ వద్ద చిన్న బాలుడితో కలిసి అనారోగ్యంతో తిరుగుతున్న ఓ యువతి గురించి సమాచారం అందుకున్న కంగ్టి ఎస్సై దుర్గారెడ్డి వెంటనే స్పందించి ఆమెను పరామర్శించారు.తీవ్ర జ్వరంతో బాధపడుతున్నట్లు గుర్తించి అవసరమైన సహాయం అందించడంతో పాటు ఆమె కుటుంబ సభ్యులను ఫోన్‌లో సంప్రదించి పరిస్థితిని వివరించారు. స్వగ్రామానికి వెళ్లేందుకు డబ్బులు లేకపోవడంతో తన సొంత డబ్బులతో ప్రయాణ ఖర్చు అందించి యువతిని సురక్షితంగా తల్లిదండ్రుల వద్దకు పంపించారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం పోలీసుల బాధ్యత అని ఎస్సై దుర్గారెడ్డి పేర్కొనగా, ఆయన మానవత్వం, సేవాభావాన్ని స్థానికులు అభినందించారు.

# బంగారం కొనుగోళ్లు 20-శాతం డౌన్!

**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 30:**ఇవన్నీ ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లోని బంగారం మార్కెట్ పరిస్థితికి ప్రతిబింబాలు. విదేశీ మారకద్రవ్య నిల్వలను కాపాడాలనే లక్ష్యంతో ఏడాది పాటు బంగారం కొనుగోళ్లు తగ్గించాలంటూ మోదీ ఇచ్చిన పిలుపు తర్వాత మార్కెట్‌లో గణనీయమైన మార్పు కనిపిస్తోంది. జ్యువెలరీ వ్యాపారులు, స్వర్ణకారులు, హోల్‌సేల్ వ్యాపారులు, బులియన్ డీలర్ల అంచనాల ప్రకార బంగారం. కొనుగోళ్లు సుమారు 20శాతం మేర తగ్గాయి. ఫలితంగా ధరలూ కొంత దిగొచ్చాయి. కొత్త బంగారం కొనుగోలు చేయకుండా పాత నగలను కరిగించి కొత్త డిజైన్లుగా మార్పించుకునే వారి సంఖ్య పెరిగింది. పశ్చిమాసియా ఉద్రిక్తతలు, చమురు ధరల పెరుగుదల, విదేశీ మారకద్రవ్యంపై పెరుగుతున్న ఒత్తిడి నేపథ్యంలో భారత్ భారీగా బంగారం దిగుమతులు చేసుకోవాల్సి వస్తోంది. దేశం ఏటా వందల టన్నుల బంగారాన్ని విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటోంది. ఇందుకు బిలియన్ల డాలర్ల విదేశీ మారకద్రవ్యం ఖర్చవుతోంది. ఈ పరిస్థితుల్లో మే 10న హైదరాబాద్‌లో జరిగిన సభలో ప్రధాని మోదీ, ఏడాది పాటు బంగారం కొనుగోలు చేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దేశ ఆర్థిక ప్రయోజనాల కోసం ఈ నిర్ణయానికి సహకరించాలని కోరారు. ఆదివారం జరిగిన 'మన్ కీ బాత్' కార్యక్రమంలో కూడా ప్రజలు తన పిలుపును గౌరవించినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల పసిడి మార్కెట్‌లో మునుపెన్నడూ లేని ఒక సరికొత్త ట్రెండ్ కనిపిస్తోంది. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, వరంగల్, కరీంనగర్, నల్లగొండ, ఖమ్మం, తిరుపతి, రాజమండ్రి తదితర ప్రాంతాల్లో కొనుగోళ్లు సగటున 20–25శాతం అమ్మకాలు తగ్గినట్లు వ్యాపారులు చెబుతున్నారు. సాధారణంగా ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో భూములు అమ్మిన సొమ్మును ఎక్కుడగా బంగారంలో పెట్టుబడిగా పెడుతుంటారు. మోదీ ప్రకటన తర్వాత పెట్టుబడి రూపంలో కొనే (గోల్డ్ బిస్కెట్లు, కాయిన్స్) కొనుగోళ్లు భారీగా నిలిచిపోయాయని వైజాగ్‌కు చెందిన ఓ ప్రముఖ బులియన్ వ్యాపారి తెలిపారు. గతంలో రోజుకు సగటున 100 మంది కొనుగోలుదారులు వస్తే.. ఇప్పుడు 70 నుంచి 75 మంది మాత్రమే వస్తున్నారని జ్యువెలర్లు చెబుతున్నారు. పెట్టుబడి పెట్టాలనుకునే వారు డిజిటల్ బంగారం, ప్రభుత్వ గోల్డ్ బాండ్లవైపు మళ్లుతున్నారు. దీని వల్ల అటు 2.5శాతం వడ్డీ రావడంతో పాటు విదేశాల నుంచి బంగారం దిగుమతి చేసుకోవాల్సిన అవసరం ప్రభుత్వానికి తప్పిందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. బంగారం వ్యాపారం పడిపోవడంతో పెద్దపెద్ద కార్పొరేట్ షోరూమ్‌లు కస్టమర్లను ఆకర్షించడానికి ఆఫర్లు ప్రకటిస్తున్నాయి. పాత బంగారం మార్పిడిపై గతంలో ఉన్న తరుగును పూర్తిగా రద్దు చేస్తున్నట్లు బోర్డులు పెట్టాయి.

తక్కువ బరువులోనే భారీగా కనిపించే లైట్ వెయిట్ యాంటిక్ కలెక్షన్లను మార్కెట్లోకి తెచ్చి కష్టమర్లను ఊరడిస్తున్నాయి. దేశీయంగా డిమాండ్ పడిపోవడంతో పాటు అంతర్జాతీయంగా కొద్దిగా సానకూల పవనాలు వీచడంతో పసిడి ధరలు తగ్గుముఖం పట్టాయి. మోదీ పిలుపు సమయంలో తులం (24క్యారెట్లు) సుమారు రూ. 1.52లక్షలు పలికిన రేటు, ప్రస్తుతం రూ. 1.43లక్షలకు తగ్గింది.



రూ. 1.40లక్షల ధర ఉన్న 22 క్యారెట్ల తులం బంగారం.. ప్రస్తుతం రూ. 1.31లక్షల మేరకు పడిపోయింది. ధర మరింత తగ్గుతుందేమోనన్న అంచనాతో సామాన్యులు వేచి చూసే ధోరణిని అవలంబిస్తున్నారు. ప్రధాని ఇచ్చిన పిలుపు తెలుగు రాష్ట్రాల్లోని పసిడి మార్కెట్‌పై ఊహించని దెబ్బ కొట్టింది. వ్యాపారాలు తగ్గి వ్యాపారులు, గోల్డ్‌స్మిత్‌లు ఢీలా పడినా.. ధరలు తగ్గడం, దేశ ఆర్థిక వ్యవస్థకు మేలు జరగడం పట్ల నిపుణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరో కొన్ని నెలల పాటు ఇదే పరిస్థితి కొనసాగేలా కనిపిస్తోంది.హాల్ మార్కింగ్ కేంద్రాల వద్ద రద్దీపాత బంగారాన్ని కరిగించి కొత్త నగలు చేసే క్రమంలో ప్రజలు మోసపోకుండా ఉండేందుకు హాల్‌మార్కింగ్ కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. విజయవాడ, వరంగల్ నగరాల్లోని హాల్ మార్కింగ్ టెస్టింగ్ కేంద్రాల వద్ద గత మూడు వారాలుగా రద్దీ విపరీతంగా పెరిగింది. పాత బంగారాన్ని కరిగించే ముందు దాని క్వాలిటీ (క్యారెట్ స్వచ్ఛత) ఎంత ఉందో తెలుసుకునేందుకు కస్టమర్లు ఇక్కడికి వస్తున్నారు. గతంలో రోజుకు 50 నుంచి 60 నగల పరీక్షలు జరిగే కేంద్రాల్లో ఇప్పుడు రోజుకు 200పైగా టెస్టులు జరుగుతున్నట్లు వరంగల్‌కు చెందిన ల్యాబ్ నిర్వాహకుడు చెప్పారు.బంగారం ధరలు పెరుగుతున్నా.. తులం రూ. 2లక్షలకు చేరుతుందనే ఆశతో ఎక్కువమంది దీనిపై పెట్టుబడి పెట్టేవాళ్లు. మోదీ ప్రకటనతో ధర దిగిరావడం, బంగారం అమ్మకాలు తగ్గిపోవడమే కాకుండా స్వర్ణకారులపై కూడా తీవ్ర ప్రభావం పడింది. గతంలో ఒక సామాన్య కుటుంబంలో అమ్మాయి పెళ్లి చేయాలంటే తక్కువలో తక్కువ 10 తులాల నగలైనా చేయించేవారు. కానీ.. ఇప్పుడు 5 తులాలతోనే సరిపెడుతున్నారు. గతంలో హైదరాబాద్ నుంచి కూడా విపరీతంగా నగల తయారీ ఆర్డర్లు వచ్చేవి. ఈ సారి మాత్రం స్థానిక గోల్డ్‌షాపుల నుంచి కూడా ఆర్డర్లు తగ్గాయి. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా 80శాతం మేరకు ఆర్డర్లు తగ్గాయి. ఇది స్వర్ణకారుల జీవన భృతి కొంతమేరకు ప్రభావం పడింది. ప్రతి స్వర్ణకారుడు నగల తయారీకీ ఎంతో కొంత బంగారం కొని పెట్టుకుంటాడు

# మహిళా భద్రతకు రంగంలోకి 'షీ నేత్ర టీమ్స్'



**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 30:** హోటళ్లు, మాల్స్, హాస్టళ్లు, సినిమా హాళ్లు, విద్యా సంస్థలతోపాటు.. వ్యాపార, వాణిజ్య సముదాయాల్లో మహిళల ఆత్మగౌరవానికి, వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించే రహస్య కెమెరాల గుట్టు రట్టు చేసేందుకు హైదరాబాద్ పోలీసు విభాగం సరికొత్త అస్త్రం షీ నేత్రను రంగంలోకి దింపిన విషయం తెలిసిందే. నిఘా కెమెరాల ముప్పు నుంచి రక్షణ కల్పించేందుకు సీపీ సజ్జనార్ ప్రత్యేకంగా 'షీ నేత్ర' టీమ్స్‌ను ఏర్పాటు చేశారు. ఏప్రిల్ –10న సిటీ కమిషనరేట్ పరిధిలోని ఏడు జోన్లకు ఒక్కో బృందం చొప్పున మొత్తం ఏడు ప్రత్యేక షీ నేత్ర టీమ్‌లు ఏర్పాటు చేసి స్పెషల్ డ్రైవ్ కొనసాగించారు.అందులో భాగంగా అత్యాధునిక కెమెరాలు, డిటెక్టర్ల వినియోగం, నిబంధనల ఎస్‌వోపీపై రెండు దశల్లో పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చారు. ఈ క్రమంలో షీటీమ్స్ బృందాలు షాపింగ్ మాల్స్‌లోని ట్రయల్ రూమ్‌లు, ఆస్పత్రులు, హోటళ్లు, హాస్టళ్లలో రహస్యంగా కెమెరాలు అమర్చి మహిళల గోప్యతకు భంగం కలిగించే ఘటనలపై ఉక్కుపాదం మోపుతున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి ఈ ఏడు బృందాల ద్వారా నగరవ్యాప్తంగా ముమ్మరంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాయని సీపీ తెలిపారు. తమ ప్రాంగణాల్లోని ప్రైవేటు ప్రదేశాల్లో రహస్య కెమెరాలు లేవని నిర్ధారించుకోవాల్సిన పూర్తి బాధ్యత ఆయా యాజమాన్యాలదేనని స్పష్టం చేశారు. ప్రతి సంస్థ తప్పనిసరిగా 'కస్టమర్ సేఫ్టీ ఇన్ చార్జ్'ని నియమించుకోవాలని, వీరు షీ టీమ్స్‌కు నోడల్ ఏజెన్సీగా వ్యవహరించాలని సూచించారు.

# పిఎస్ ను సన్మానించిన నందిగాం ఆశీర్వాదం

**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** పెదకూరపాడు నియోజకవర్గంలోని అచ్చంపేట మండల మిట్టపాలెం గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉద్యోగ విరమణ షేక్ రసూల్ మంగళవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆయనను అచ్చంపేట తెదేపా మండల పార్టీ అధ్యక్షులు నందిగామ ఆశీర్వాదం పంచాయతీ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పునర్నిర్మాణం కవితతోనే సాధ్యం: సూరారపు కృష్ణవేణి.



క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 30: తెలంగాణ పునర్నిర్మాణం, సామాజిక న్యాయ తెలంగాణ సాధన కల్వకుంట్ల కవిత నాయకత్వంలోనే సాధ్యమని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకురాలు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి సూరారపు కృష్ణవేణి అన్నారు. మంగళవారం నూతనకల్‌లో నిర్వహించిన నియోజకవర్గ ముఖ్య నేతల సమావేశం అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు.రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో జెండా పండుగను ఘనంగా నిర్వహిస్తున్నామని, త్వరలో తుంగతుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల్లో కూడా ఈ కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. సామాజిక న్యాయ తెలంగాణ కోసం కవిత ఇచ్చిన పిలుపును ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు.జూలై 2న హైదరాబాద్ ఉప్పల్ భాగాయత్‌లో నిర్వహించే ఉద్యమకారుల భూ పోరాటాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కవిత ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు.

వ్యవసాయ సీజన్ ప్రారంభమైనప్పటికీ రైతులకు విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. రైతాంగాన్ని ఆదుకునే చర్యలు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో నాయకులు నకరికంటి చిరంజీవి, పిట్టల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్లు,పౌర సరఫరాల శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష



క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 30:మిల్లర్లకు కేటాయించిన సీఎంఆర్ డెలివరీని సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ఐఏఎస్ రైస్ మిల్లర్లతో కోరారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో రైస్ మిల్లర్లు,పౌరసరఫరాల శాఖ అధికారులతో సీఎంఆర్, ఆక్షన్ ప్యాడి తదిత అంశాలపై సమీక్ష నిర్వహించారు.రబి ధాన్యం కేటాయింపును దృష్టిలో ఉంచుకొని మిల్లర్లు సిఎంఆర్ డెలివరీ వేగవంతం చేయాలన్నారు.నిర్దేశించిన లక్ష్యాన్ని వచ్చే సీజన్ నాటికి పూర్తి చేయాలన్నారు. అలాగే ఆక్షన్ ప్యాడి కి సంబంధించి పెండింగ్ పేమెంట్ ను 15 రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ఇదే సమయంలో ఎఫ్ సి ఐ అధికారులు రేక్ మూమెంట్ ను వేగవంతం చేసి స్థలాన్ని క్రియేట్ చేయాలని చెప్పారు.రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ మిషన్ కే -100 పేరుతో కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, ఇందులో భాగంగా సిఎంఆర్ డెలివరీ ఎఫ్ సి ఐ అధికారులు స్పేస్ ను క్రియేట్ చేయడం, సబ్సిడీ, ఔట్ స్టాండింగ్ క్లియర్ చేయడం, అలాగే ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్ పై దృష్టి సారించి వందరోజుల కార్యాచరణ ప్రణాళికను కచ్చితంగా అమలు చేయాలని చెప్పారు.ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఎఫ్ సి ఐ ఏరియా మేనేజర్ సువిన్ కుమార్, రాష్ట్ర టాస్క్ ఫోర్స్ ఓ ఎస్ డి అంజయ్య, పౌర సరఫరాల డి ఎం రాంపతి నాయక్,డి ఎస్ ఓ వెంకటేశం, ఎఫ్ సి ఐ ఏ జి ఎం,తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు రూ.1.50 కోట్ల రుణాలు..

### – ఆర్థికాభివృద్ధికి తెలంగాణ గ్రామీణ బ్యాంకు చేయూత

క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 30:సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం రేగోడ్ మండలం పెద్ద తండాలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులకు రుణాల వినియోగం, సకాలంలో చెల్లింపులు, పొదుపు, ఆర్థిక క్రమశిక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ భూమయ్య మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధి కోసం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుని జీవనోపాధిని మెరుగుపర్చుకోవాలని, రుణాలను సకాలంలో చెల్లిస్తే భవిష్యత్తులో మరిన్ని రుణాలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.

# అఖిలపక్ష పోరాటానికి తొలి విజయం : చౌటుప్పల్‌లో మౌంట్ లిటెరా జీ స్కూల్ సీజ్

### -నిబంధనలు ఉల్లంఘిస్తే ఏ ప్రైవేట్ పాఠశాలలైనా వదలం: విద్యార్థి, యువజన సంఘాల హెచ్చరిక



క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 30: ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ నడుస్తున్న చౌటుప్పల్ మండలంలోని మౌంట్ లిటెరా జీ స్కూల్‌ను మండల విద్యాధికారి సీజ్ చేయడం అఖిలపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఐక్య పోరాటానికి దక్కిన తొలి విజయమని నాయకులు పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో అక్రమాలు, అధిక ఫీజుల దోపిడీ, అనుమతులు లేని తరగతుల నిర్వహణపై అఖిలపక్షం ఆధ్వర్యంలో ఇటీవల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి, అధికారులకు వినతిపత్రం సమర్పించినా స్పందన కరువైంది.

?దీంతో ఆగ్రహించిన విద్యాసంఘాల నాయకులు మంగళవారం మౌంట్ లిటెరా జీ స్కూల్ ఎదుట భారీ ధర్నాకు దిగారు. ఉద్యమం ఉధృతం కావడంతో దిగివచ్చిన మండల విద్యాధికారి క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి, నిబంధనల ఉల్లంఘనలను గుర్తిస్తూ పాఠశాలను సీజ్ చేశారు.?ఈ సందర్భంగా నాయకులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్, దిండు భాస్కర్, నలపరాజు రమేష్, పల్లె మధు, కొండూరు వెంకన్న, బండి గారి శ్రీధర్ గౌడ్, పబ్బు వంశీ, తిగుళ్ల శీను, ఒంటెద్దు లింగస్వామి, ఖయ్యూం, రాఘవ మాట్లాడుతూ.. విద్యను వ్యాపారంగా మార్చిన యాజమాన్యాలకు ఇది గట్టి హెచ్చరిక అని పేర్కొన్నారు. బలవంతపు పుస్తకాలు, యూనిఫాంల పేరిట దోపిడీ చేస్తే ఊరుకునేది లేదన్నారు. మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలపై ప్రత్యేక తనిఖీలు జరిపి, నిబంధనలు పాటించని వాటి గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమాలకు అడ్డుకట్ట పడేవరకు తమ ఉద్యమం ఆగేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నబోయిన సూర్య, పందుల శరత్, గట్టు పవన్, సన్నీ, సాయి కిరణ్, కొప్పు రామకృష్ణ, నవీన్, భాను, శివ, శైలేందర్, ప్రవీణ్, మనోజ్, సుకుమార్ రెడ్డి, సాయి, రాకేష్, ఇర్ఫాన్, ప్రమోద్, అఖిల్ తదితర అఖిలపక్ష విద్యార్థి, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గురువు ఋణం తీర్చుకున్న శిష్యుడు!

### -సూర్యాపేట ఎస్పీ కే. నరసింహ చేతుల మీదుగా ఉపాధ్యాయుడికి ఘన సత్కారం
### -జడ్పీహెచ్ఎస్ చిన్నకొండూరులో దోటి రాములు అండాలుకు ఆత్మీయ వీడ్కోలు

క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 30:సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేసే గురువుల సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని సూర్యాపేట జిల్లా ఎస్పీ కే. నరసింహ (ఐపీఎస్) కొనియాడారు. చౌటుప్పల్ మండలం చిన్నకొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో భౌతికశాస్త్ర స్కూల్ అసిస్టెంట్‌గా సుదీర్ఘ సేవలందించి పదవీ విరమణ చేసిన దోటి రాములు అండాలు ఆత్మీయ వీడ్కోలు సమావేశం మంగళవారం పాఠశాల ఆవరణలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై, తన పూర్వ గురువును శాలువాతో ఘనంగా సత్కరించారు. ?ఈ సందర్భంగా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ.. తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువు ఉద్యోగ విరమణ మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొనడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానంటూ భావోద్వేగానికి లోనయ్యారు. రాములు అండాలు తన సుదీర్ఘ సేవా కాలంలో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చారని ప్రశంసించారు. అనంతరం పదవీ విరమణ పొందిన దోటి రాములు అండాలు మాట్లాడుతూ.. తన విధి నిర్వహణకు సహకరించిన విద్యాశాఖ అధికారులు, సహచర ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ



బృందం, ప్రజాప్రతినిధులు, పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొని ఉపాధ్యాయ దంపతులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు అందజేశారు.

# మిర్యాలగూడ రూరల్ సర్కిల్ కార్యాలయంలో ఎస్పీ వార్షిక తనిఖీ.

### గ్రేవ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి.. రికార్డులు ఎప్పటికప్పుడు నవీకరించాలి ఎస్పీ శరత్ చంద్ర పవార్.



క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 30: ల్లగొండ జిల్లా పోలీసు శాఖలో పరిపాలనా సామర్థ్యాన్ని మరింత మెరుగుపరచడం, కేసుల దర్యాప్తును వేగవంతం చేయడం, రికార్డుల నిర్వహణను పటిష్టంగా ఉంచే లక్ష్యంతో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మంగళవారం మిర్యాలగూడ రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని వార్షికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కార్యాలయంలోని గ్రేవ్ కేసుల క్రైమ్ ఫైళ్లు, పెండింగ్ కేసుల రికార్డులు, ఇతర కేసులకు సంబంధించిన దర్యాప్తు పత్రాలను సవివరంగా పరిశీలించారు. బాధితులకు సత్వర న్యాయం అందేలా కేసుల దర్యాప్తును నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.హత్యలు, దోపిడీలు, మహిళలు మరియు చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ నేరాలకు సంబంధించిన గ్రేవ్ కేసుల దర్యాప్తు పురోగతిని సమీక్షించిన ఎస్పీ, పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన ఛేదించాలని సూచించారు. ప్రతి కేసులో శాస్త్రీయ ఆధారాలు, సాంకేతిక సాక్ష్యాలను సమర్థంగా సేకరించి, నిందితులకు చట్టపరమైన శిక్షలు పడేలా నాణ్యమైన దర్యాప్తు నిర్వహించాలని స్పష్టం చేశారు.అలాగే సీసీటీఎన్ఎస్ నమోదు విధానం, డిజిటల్ రికార్డుల నిర్వహణ, కోర్టు కేసుల డిస్పోజల్ ఫాలోఅప్, వారెంట్ల అమలు, పెండింగ్ ప్రక్రియలపై సమీక్ష నిర్వహించి, అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని ఆదేశించారు. ప్రజలకు పోలీసు శాఖపై విశ్వాసం మరింత పెరిగేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా, పారదర్శకంగా పనిచేయాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో అందుబాటులో ఉండాలని ఎస్పీ సూచించారు. ఈ తనిఖీలో మిర్యాలగూడ రూరల్ సీఐ పి.ఎన్.డి. ప్రసాద్తో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బైక్‌ను ఢీకొన్న బొలెరో వాహనం.. తల్లి మృతి, కొడుకుకి తీవ్ర గాయాలు

క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 30: నగరంలోని దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో విషాదం నెలకొంది. కన్న కొడుకు కళ్ల ముందే తల్లి దుర్మరణం చెందింది. ఉదయం బహుదూర్ పల్లి గ్రామం మెయిన్ రోడ్‌పై మద్యం మత్తులో బొలెరో డ్రైవర్ బీభత్సం సృష్టించాడు. బైక్‌పై వెళ్తున్న తల్లీకొడుకును బొలెరో వాహనం వెనక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తల్లి ఉదయ్ లతారెడ్డి(49) అక్కడికక్కడే మృతిచెందగా.. కొడుకు వేదాంత్ రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి.సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని గాయపడిన వేదాంత్‌ను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. అలాగే లతారెడ్డి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై దుండిగల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మద్యం మత్తులో వాహనం నడిపిన డ్రైవర్‌పై కేసు నమోదు అయ్యింది.



# ఐఐసీటీలో పరి-శోధనలకు కొత్త ఊపు.



### నాలుగు అత్యాధునిక రీసెర్చ్ కేంద్రాల ప్రారంభం.. 200 మంది సామర్థ్యంతో హాస్టల్‌కు శంకుస్థాపన. శాస్త్రీయ ఆవిష్కరణలతోనే 'వికసిత్ భారత్' సాధ్యం: కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్.

**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 30:** దేశంలో శాస్త్రీయ పరిశోధనలు, సాంకేతిక ఆవిష్కరణలకు మరింత ఊతమిచ్చేలా హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్--ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ)లో నాలుగు అత్యాధునిక పరిశోధన కేంద్రాలను కేంద్ర శాస్త్ర, సాంకేతికత, భూ విజ్ఞాన శాఖ సహాయమంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ మంగళవారం ప్రారంభించారు. అదే సమయంలో 200 మంది విద్యార్థులు ఉండగలిగే ఆధునిక హాస్టల్ భవన సముదాయానికి శంకుస్థాపన చేశారు.

ఫ్లోరో కెమికల్స్ కోసం అధునాతన ఆర్అండ్‌డీ కేంద్రం, వస్త్ర పరిశ్రమ వ్యర్థ జలాల శుద్ధి కేంద్రం, కంటిన్యూయస్ ప్రాసెసింగ్ టెక్నాలజీస్ ఫెసిలిటీ, సస్టెయినబుల్ ఇంజినీరింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించిన జితేంద్ర సింగ్.. శాస్త్రీయ పరిశోధనలే దేశ ఆర్థికాభివృద్ధికి, సాంకేతిక స్వావలంబనకు బలమైన పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు. జాతీయ అవసరాలకు అనుగుణంగా, పరిశ్రమలకు ఉపయోగపడే పరిశోధనలపై శాస్త్రవేత్తలు మరింత దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. పరిశోధన ఫలితాలను పరిశ్రమలకు చేరవేయడం, అంకుర సంస్థలకు ప్రోత్సాహం, మేధో హక్కుల పరిరక్షణ, సాంకేతిక బదిలీ వంటి అంశాల్లో ఐఐసీటీ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.

సీఎస్ఐఆర్--ఐఐసీటీ డైరెక్టర్ డాక్టర్ డి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. కొత్త పరిశోధనా సౌకర్యాలు సంస్థ పరిశోధనా సామర్థ్యాన్ని మరింత విస్తరిస్తాయని తెలిపారు. పరిశ్రమలు, వ్యవసాయం, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ రంగాలకు ఉపయోగపడే సాంకేతిక పరిజ్ఞానాల అభివృద్ధిలో సంస్థ కీలక పాత్ర పోషిస్తోందన్నారు.

కొత్తగా నిర్మించనున్న హాస్టల్ ద్వారా పరిశోధకులు, విద్యార్థులకు అత్యాధునిక వసతి సౌకర్యాలు కల్పించడంతో పాటు దేశవ్యాప్తంగా ప్రతిభావంతులైన యువ శాస్త్రవేత్తలను ఆకర్షించేందుకు ఇది దోహదపడుతుందని అధికారులు తెలిపారు.

# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో నేలపట్లలో సీసీ రోడ్ల నిర్మాణం

### - ఘనంగా ప్రారంభించిన సర్పంచ్ గంగాపురం వసంత నగేష్ గౌడ్



**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 30:**ఎమ్మెల్యే ప్రత్యేక సహకారంతో నేలపట్ల గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులను మంగళవారం ఘనంగా ప్రారంభించారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు సర్పంచ్ తెలిపారు.? ఈ కార్యక్రమంలో నేలపట్ల గ్రామ సర్పంచ్ గంగాపురం వసంత నగేష్ గౌడ్, ఉప సర్పంచ్ చిన్నం బాలరాజు, వార్డు సభ్యులు బుట్టి స్రవంతి బాలరాజ్, దబ్బడి ఉపేందర్, పాలమాకుల కవిత నర్సింగ్ పాల్గొని పనులను పరిశీలించారు.?గ్రామ అభివృద్ధికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుండుమల్లేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ బత్తుల శంకర్, మాజీ ఉపసర్పంచ్ పాలమాకుల యాదయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పాలమాకుల నరసింహ, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కోడం రాములు, గుర్రం శ్రీనివాసులు, తడక ఆంజనేయులు, కాసోజి శంకరాచారి, గంజి సురేష్, భావనపల్లి రాజు, చౌట లింగస్వామి, భావనపల్లి రమేష్, కాలనీ వాసులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండాలి: డా. ఏ. చంద్రశేఖర్

### బూత్ స్థాయి ప్రతినిధుల అవగాహన సదస్సులో పాల్గొని గుర్తింపు కార్డులు పంపిణీ చేసిన మాజీ మంత్రి

**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 30:** న్యాల్కల్ మండలంలో మంగళవారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాజీ మంత్రి, జహీరాబాద్ ఇన్‌చార్జ్ డా. ఏ. చంద్రశేఖర్ ప్రత్యేక సమగ్ర సవరణ ఓటర్ల జాబితాపై నిర్వహించిన బూత్ స్థాయి ప్రతినిధుల అవగాహన సదస్సులో పాల్గొని వారికి గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటు హక్కు భారత రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని పేర్కొన్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలో ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరు జాబితాలో తన పేరు నమోదు అయ్యిందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. ఎవరైనా అక్రమంగా ఓట్లను తొలగించడం, నకిలీ ఓట్లను చేర్చడం లేదా ఓటు చోరీకి పాల్పడే ప్రయత్నాలు చేస్తే వెంటనే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ద్వారా కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, పేర్ల సవరణలు, మరణించిన లేదా అర్హత కోల్పోయిన వారి పేర్ల తొలగింపు వంటి అంశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటరు అప్రమత్తంగా ఉండి తన ఓటు హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. అలాగే బూత్ స్థాయి ప్రతినిధులు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు గ్రామాలు, వార్డుల వారీగా ప్రజలకు అవగాహన కల్పించి, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ సమన్వయకర్త మహమ్మద్ గౌస్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ సిద్ధిలింగయ్య స్వామి, కాంగ్రెస్ నాయకుడు ఉజ్వల్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు తిరుపతి రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యుడు చంద్రప్ప, న్యాల్కల్ మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ స్థాయి ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆరెగూడెం పాల సంఘం చైర్మన్‌గా సాపిడి కవిత ఎన్నిక.

### డైరెక్టర్లుగా యాదమ్మ, రమణమ్మ.. మంగళవారం ప్రమాణ స్వీకారం



**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 30:** నల్గొండ జిల్లా చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్‌గా కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి సాపిడి కవిత ఎన్నికయ్యారు. సంఘం డైరెక్టర్లుగా మోకిడి యాదమ్మ, సాపిడి రమణమ్మ ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్, డైరెక్టర్లు మంగళవారం పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, పాల ఉత్పత్తిదారుల సంక్షేమానికి కృషి చేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగంపల్లి శ్యాంసుందర్, ఉపసర్పంచ్ జుంజి రాజు, నాయకులు నాగంపల్లి కిషోర్, మోకిడి నరసింహ, మురాళ్ల శేఖర్, సాపిడి అశోక్, ధర్మే శీను, లడే రాములు తదితరులు పాల్గొని నూతన పాలకవర్గాన్ని అభినందించారు.

# తెలంగాణ-కర్ణాటక సరిహద్దులో చెత్త వివాదం.. వాహనాలను అడ్డుకున్న మల్గి గ్రామస్థులు

### - బీదర్ నుంచి వచ్చే చెత్తతో కాలుష్యం పెరుగుతోందని ఆందోళన.. శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులకు విజ్ఞప్తి



**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 30:** తెలంగాణ--కర్ణాటక సరిహద్దులో చెత్త పారవేత వ్యవహారం ఉద్రిక్తతకు దారితీసింది. న్యాల్కల్ మండలం మల్గి గ్రామ సమీపంలో కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ నుంచి వచ్చిన చెత్త వాహనాలను గ్రామస్థులు అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. బీదర్ మున్సిపల్ పరిధి నుంచి తరలిస్తున్న చెత్తను తెలంగాణ సరిహద్దుకు ఆనుకుని ఉన్న ప్రాంతంలో పారబోస్తున్నారని గ్రామస్థులు ఆరోపించారు. దీంతో దుర్వాసన, కాలుష్యం పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. చెత్తకు నిప్పంటించడం వల్ల విషపూరిత పొగ గ్రామాలపై వ్యాపించి ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ, చెత్త వాహనాలను అడ్డుకున్న సమయంలో తమతో దురుసుగా ప్రవర్తించారని ఆరోపించారు. ఇకపై తెలంగాణ సరిహద్దులో చెత్త పారబోయడాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. ఘటనతో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రెండు రాష్ట్రాల అధికారులు వెంటనే జోక్యం చేసుకుని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని చెత్త పారవేతను నిలిపివేయాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.

# తెలంగాణను ఇబ్బంది పెట్టాలన్నదే కేంద్రం ఆలోచన: పొన్నం ప్రభాకర్



**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 30:** జిల్లాలోని హుస్నాబాద్ పట్టణంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా పట్టణంలోని 17, 18 వార్డుల్లో కొనసాగుతున్న సర్ (ా×=) ఓటర్ సవరణ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఎరువుల తయారీ, సరఫరా కేంద్రం పరిధిలోని అంశమన్నారు. ఏ రాష్ట్రంలో కూడా ఎరువులు తయారు చేసుకోరని తెలిపారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం లేదు కాబట్టి ఉద్దేశపూర్వకంగా సరఫరాలను తగ్గించి ఇబ్బందులు సృష్టిస్తోందని ఆరోపించారు. ఎరువుల సరఫరా భారతీయ జనతా పార్టీ(బీజేపీ) బాధ్యత అని చెప్పుకొచ్చారు. కేంద్ర ప్రభుత్వం తయారు చేసే ఎరువులతో పాటుగా తెలంగాణలో ఉన్న ఎరువుల ఫర్టిలైజర్ ఫ్యాక్టరీని తెలంగాణ రాష్ట్రానికి అప్పగించాలని మంత్రి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎరువుల కొరత ఏర్పడితే భారతీయ జనతా పార్టీ నాయకుల ఇళ్ల ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఎరువుల కొరత విషయంలో రాష్ట్ర బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు జాగ్రత్తగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# షేర్.. లైక్.. ప్రపంచాన్ని ఏకం చేస్తున్న సోషల్ మీడియా

**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 30:** మనిషి మనుగడకు కమ్యూనికేషన్ (సమాచార మార్పిడి) కీలకం. ఇందుకు సోషల్ మీడియా ఓ మాధ్యమంగా మారింది. సోషల్‌మీడియా కొన్నేళ్లుగా ప్రపంచాన్ని ఒక్క చోటుకు చేర్చి మనుషుల మధ్య దూరాన్ని తగ్గించిన, విప్లవాత్మక మార్పులు తీసు కొచ్చింది. ఒకప్పుడు పక్షులు (పావురాలు, డేగలు, గ్రద్దలు), వేగులు, గూఢచారులు, ఉత్తర ప్రత్యుత్తరా లు, పత్రికలు, ఆ తర్వాత టెలీగ్రామ్‌లు, టెలీఫోన్‌ల ద్వారా సమాచారాన్ని తెలుసుకునేవారు. నాగరికత, నూతన ఆవిష్కరణలు పెరిగిన కొద్దీ మానవుడు మరింత ముందుకు వెళ్లడంతో కంప్యూటర్‌లు, వాట్సాప్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్, పేస్‌బుక్ వంటి ప్రసార మాధ్య మాలు బిలియన్ల ప్రజలను ఏకం చేస్తున్నాయి. సమా జంలోని మంచి చెడులపై సమాన ప్రభావ చూపు తున్నా దీని విలువ మాత్రం తగ్గడం లేదు. ప్రజలు సోషల్ మీడియా ద్వారా తమ భావాలను, అను భవాలను, అప్పటికప్పుడు జరిగిన సంఘటనలు, దృశ్యాలను ఇతరులతో పంచుకుంటున్నారు. మంగళ వారం ప్రపంచ సోషల్ మీడియా దినోత్సవం సం దర్భంగా ప్రత్యేక కథనం....

